Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్దతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 225 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

గురువారం, 16 - 4 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# ఆకలి తీరితేనే నిజమైన అభివృద్ధి

## - అన్నార్తులకు అండగా అన్న క్యాంటీన్లు - ఆహార భద్రత కోసమే ప్రజా ప్రభుత్వం కృషి - గతంలో అన్నదానాన్ని అడ్డుకున్న గొడ్డలి పార్టీ - ధరణికోటలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు - రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 62 క్యాంటీన్ల ప్రారంభం - రాష్ట్రంలో 269కి చేరిన అన్న క్యాంటీన్లు









**ధరణికోట, (రాజధాని వార్తలు):** పేదల ఆకలి తీరిస్తేనే అభివృద్ధి సాధించినట్టు విశ్వసిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎంత అభివృద్ధి సాధించినా పేదలకు పట్టెడన్నం లేకపోతే అది వృధా అని ఆయన వ్యాఖ్యానించారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా అన్నార్తుల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసినట్టు వివరించారు. పలనాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం, ధరణికోటలో కార్మికులతో కలిసి సీఎం చంద్రబాబు అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. ధరణికోటలో ఏర్పాటు చేసిన రూరల్ అన్న క్యాంటీన్ ప్రారంభించిన అనంతరం రూ.5 వెచ్చించి టోకెన్ కొనుగోలు చేసిన ముఖ్యమంత్రి కార్మికులతో కలిసి భోజనం చేశారు.

అంతకుముందు క్యాంటీన్‌కు వచ్చిన పేదలు, కార్మికులకు ఆయన స్వయంగా భోజనం వడ్డించారు. లబ్దిదారులతో ముచ్చటిస్తూ అన్న క్యాంటీన్‌లోనే సీఎం ఆహారాన్ని తీసుకున్నారు. అన్న క్యాంటీన్లలో అందిస్తున్న భోజనం రుచి, శుభ్రత, నాణ్యతల గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."కడుపు నిండితేనే నిజమైన అభివృద్ధి నేను నమ్ముతాను. అందుకే పేదవాడి ఆకలికి తీర్చడా నికి ప్రజాప్రభుత్వం అన్న క్యాంటీన్లు తెచ్చింది. పేదవాడికి పట్టెడన్నం పెట్టడమే నా రాజకీయం అని ఎన్టీఆర్ రూ.2 లకే కిలో బియ్యం ఇచ్చి ఆహార భద్రత పథకానికి నాంది పలికారు. నిత్యాన్నదాతగా డొక్కా సీతమ్మ పేరు అజరామరం. ఆకలి అన్న వాళ్ల కాదనకుండా అన్నం పెట్టడం మన సంస్కృతిలోనే ఉంది. సంక్షేమం అనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతంలోనే ఉంది. నాటి రెండు రూపాయల కిలో బియ్యం నుంచి నేటి అన్నా క్యాంటీన్ల వరకు ఆహార భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. 2024లో అధికారంలోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేశాం.

ముందుగా పట్టణ ప్రాంతాల్లో అన్నక్యాంటీన్లు ప్రారంభించాం. ఇవాల్టి నుంచే గ్రామీణ ప్రాంతాల్లో 62 అన్న క్యాంటీన్లు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటికే పట్టణాల్లో 204, గ్రామాల్లో 65 కలిపి ఈ సంఖ్య 269కి పెరిగింది. త్వరలో మరో 5 క్యాంటీన్లు సిద్ధం అవుతున్నాయని" సీఎం స్పష్టం చేశారు.

**అక్షయ పాత్రకు అభినందనలు**

"అన్న క్యాంటీన్లకు నిరంతరం ఆహార సరఫరా చేస్తున్న అక్షయ పాత్ర ఫౌండేషన్‌ను అభినందిస్తున్నాను. 25 ఏళ్లుగా ఈ ఫౌండేషన్ 500 కోట్ల భోజనాలను సరఫరా చేసింది. అన్న క్యాంటీన్లలో రూ.5కే అందిస్తున్న భోజనం పేద వాళ్లు, ఆటోడ్రైవర్లు, ముఠా కార్మికులు, కూలీలకు ఆసరాగా నిలుస్తోంది. పేదవాళ్లకు వచ్చే కొద్దిపాటి డబ్బులతో బయట హోటల్‌లో తినడం ఆర్ధికంగా ఎంత భారమో నాకు తెలుసు. అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో వారి డబ్బు ఆదా అయ్యి ఇతర అవసరాలకు ఉపయోగపడుతుంది. అన్నక్యాంటీన్లలో సరఫరా చేసే భోజనానికి రుచి, శుభ్రత, నాణ్యతకే ప్రధమ ప్రాధాన్యం. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనాలతో మూడు పూటలా ఆకలి తీర్చుకునే అవకాశం కల్పించాం. ఒక్కో అన్నా క్యాంటీన్‌లో రోజుకు సగటున 1,013 మంది ఆహారాన్ని తీసుకుంటున్నారు. దీని నిర్వహణ కోసం రూ.26,250 ఖర్చు అవుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్న క్యాంటీన్ల ద్వారా రోజుకు 2.10 లక్షల మంది భోజనాలు చేస్తున్నారు. దీనికోసం రోజుకు రూ.54 లక్షలకు పైగా వ్యయం అవుతోంది. ఇప్పుడు కొత్తగా పెట్టిన 62 గ్రామీణ అన్న కాంటీన్లలో ఆహార సబ్సిడీకి రోజుకు మరో రూ.18 లక్షలు, ఏడాదికి రూ.58 కోట్లు అవుతుంది. కొత్త క్యాంటీన్ల నిర్మాణానికి రూ.43 కోట్ల వ్యయం అయ్యింది. గడచిన 21 నెలల్లో అన్నక్యాంటీన్లలో 8.80 కోట్ల భోజనాలు చేశారు. ఇప్పటి వరకూ అన్నక్యాంటీన్ సబ్సిడీ కోసం రూ.243 కోట్ల మేర ఖర్చు చేశాం" అని ముఖ్యమంత్రి అన్నారు.

**పేదల పొట్టగొట్టిన గత పాలకులు**

"గత పాలకులు ఆకలి తీర్చే అన్నపూర్ణ వంటి అన్న క్యాంటీన్లపైనా దాడులు చేశారు. పేదల కడుపు నింపుతున్న పథకాన్ని నిలిపివేశారు. వ్యక్తులు, సంస్థలు స్వచ్ఛందంగా అన్నదానం చేస్తుంటే దానిలో మట్టి పోసి, దాడులు చేసి అడ్డుకున్నారు. వైసీపీకి కావాల్సింది విధ్వంసం, హింస, కూల్చడం, నరకడం, నాశనం చేయడమే. ఏ రాజకీయపార్టీ అయినా ప్రజలకు ఏం చేస్తామో చెబుతుంది. కానీ వైసీపీ మాత్రం రప్పా రప్పా చేస్తాం, 2029లో విధ్వంసం చూపిస్తాం అంటూ బెదిరింపులకు పాల్పడుతోంది. అందుకే ఆ పార్టీ పేరు గొడ్డలి పార్టీగా మార్చుకోవాలి. ఒక రాజకీయ పార్టీగా ఉండే అర్హత ఆ పార్టీకి లేదు అని "ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఇంఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రవీణ్, కలెక్టర్ కృతికా శుక్లా, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ జనగణన 2027 ప్రారంభం : ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర డేటా సేకరణకు శ్రీకారం

## - ఆంధ్రప్రదేశ్ జనగణన కార్యకలాపాల సంచాలకులు జె.నివాస్

**అమరావతి, (రాజధాని వార్తలు):** ప్రపంచంలోనే అతిపెద్ద గణాంక కార్యక్రమమైన జనగణన 2027 ప్రారంభానికి ఆంధ్రప్రదేశ్‌లో రంగం సిద్ధం అయిందని, ఈ నెల 16 నుంచి మొదటి దశగా ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన రాష్ట్రంలో ప్రారంభం కానుందని ఆంధ్రప్రదేశ్ జనగణన కార్యకలాపాల సంచాలకులు జె. నివాస్ తెలిపారు. దేశంలోనే అతిపెద్ద పరిపాలనా కార్యక్రమంగా నిలిచే ఈ జనగణన, ఈసారి పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడటంతో పాటు స్వీయ-గణన సదుపాయం కల్పించడం ద్వారా ప్రత్యేకతను సంతరించుకుందని ఆయన తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని ప్రచార విభాగంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో విజయవాడ పి.ఐ.బి. సంచాలకులు జి.సురేష్ కుమార్‌తో కలసి ఆయన మాట్లాడుతూ భారతదేశంలో జనగణన ఒక రాజ్యాంగబద్ధమైన కార్యక్రమని, ఇది రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్‌లో 69వ అంశంగా పేర్కొనబడిందన్నారు. 1948 జనగణన చట్టం మరియు 1990 నియమాల ప్రకారం ఇది నిర్వహించబడుతుందన్నారు. సేకరించిన వ్యక్తిగత సమాచారం సెక్షన్ 15 ప్రకారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందన్నారు. రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల సహకారంతో ఈ ప్రక్రియ అమలు చేయబడుతుందన్నారు. 2011లో చివరి జనగణన నిర్వహించబడగా, 2027లో జరగబోయేది 16వది కాగా, స్వాతంత్ర్యం తర్వాత 8వదని ఆయన తెలిపారు. జనగణన నిర్వహణకు కేంద్ర స్థాయిలో యూనియన్ హోం మంత్రి, యూనియన్ హోం సెక్రటరీ మరియు రిజిస్ట్రార్ జనరల్ & సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా బాధ్యత వహిస్తారన్నారు. రాష్ట్ర స్థాయిలో డైరెక్టర్, డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ పర్యవేక్షణలో కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నోడల్ అధికారిగా ఉంటారన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్/మున్సిపల్ కమిషనర్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్‌గా, మండల స్థాయిలో తహసీల్దార్/మున్సిపల్ కమిషనర్ చార్జ్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారన్నారు. రాష్ట్రంలోని స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డుల సిబ్బంది మరియు అవసరమైతే ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బంది ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లుగా పనిచేస్తారన్నారు. Census 2027కి రిఫరెన్స్ తేదీ 01 మార్చి 2027 (00:00 గంటలు) అని,







అయితే లడాఖ్, జమ్మూ & కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి మంచు ప్రాంతాల్లో ఇది 01 అక్టోబర్ 2026గా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ జనగణనను రెండు దశల్లో నిర్వహిస్తారని, మొదటి దశగా హౌస్ లిస్టింగ్ మరియు హౌసింగ్ సెన్సస్ ద్వారా గృహాల పరిస్థితులు, సౌకర్యాలు, ఆస్తులపై సమాచారం సేకరిస్తారన్నారు. రెండవ దశగా పాపులేషన్ ఎన్యూమరేషన్ ద్వారా జనాభా, సామాజిక, ఆర్థిక, వలసలు, జనన వివరాలు సేకరించడం జరుగుతుందని, ఈ రెండవ దశలోనే కుల గణన కూడా చేపడతారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనా యూనిట్ల గణాంకాల ప్రకారం, Census 2027 నాటికి రాష్ట్రంలో 28 జిల్లాలు, 669 మండలాలు, 83 స్టాట్యుటరీ టౌన్లు, 228 సెన్సస్ టౌన్లు ఉన్నాయన్నారు. గ్రామాల సంఖ్య సుమారు 16,862 గా నమోదైందన్నారు. ఈ పరిపాలనా నిర్మాణం ద్వారా జనగణన సమర్థవంతంగా నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. మొదటి దశలో భాగంగా స్వీయ-గణన సదుపాయం 16.04.2026 నుండి 30.04.2026 వరకు 15 రోజులపాటు అందుబాటులో ఉంటుందన్నారు. అనంతరం ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన 01.05.2026 నుండి 30.05.2026 వరకు 30 రోజులపాటు నిర్వహించబడుతుందన్నారు. ప్రజలు [https://se.census.gov.in](https://se.census.gov.in) పోర్టల్ ద్వారా తమ మొబైల్ నంబర్‌తో లాగిన్ అయ్యి, గృహాన్ని జియో-ట్యాగ్ చేసి వివరాలు నమోదు చేయవచ్చన్నారు. నమోదు పూర్తయిన తర్వాత ఒక ప్రత్యేకమైన Self Enumeration ID (SE ID) జనరేట్ అవుతుందని, ఈ SE ID ను ఎన్యూమరేటర్‌కు అందజేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ సమయంలో ధృవీకరించాల్సి ఉంటుందన్నారు. హౌస్ లిస్టింగ్ దశలో మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను పొందుపర్చాల్సి ఉంటుందని, ఇందులో గృహ నిర్మాణ పదార్థాలు (ఫ్లోర్, గోడ, పైకప్పు), గృహ వినియోగం, గృహ స్థితి, కుటుంబ సభ్యుల సంఖ్య, కుటుంబ యజమాని వివరాలు, SC/ST స్థితి, గదుల సంఖ్య, వివాహిత జంటలు వంటి అంశాలు ఉంటాయన్నారు. అదనంగా త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, వంట ఇంధనం, స్నాన సౌకర్యం, వంటగది వంటి సౌకర్యాలు నమోదు చేస్తారన్నారు. కుటుంబ ఆస్తులు (టీవీ, ఇంటర్నెట్, మొబైల్, వాహనాలు), ప్రధాన ఆహారం, మొబైల్ నంబర్ వంటి వివరాలు కూడా నమోదు చేయబడతాయన్నారు. జనగణన 2027 కోసం విస్తృత సన్నాహాలు చేపట్టబడ్డాయని, 01.01.2026 నాటికి పరిపాలనా యూనిట్లు స్థిరీకరించబడ్డాయన్నారు. నవంబర్ 2025లో అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో ప్రీ-టెస్ట్ నిర్వహించడం జరిగిందన్నారు. 2026లో ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర నోడల్ అధికారులు మరియు ఇతర ఉన్నతాధికారులతో పలు సమావేశాలు నిర్వహించబడ్డాయని, జిల్లా మరియు చార్జ్ స్థాయిలో సిబ్బంది నియామకం పూర్తయిందన్నారు. శిక్షణ కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించబడుతున్నాయని, ఫిబ్రవరి-మార్చి 2026లో జిల్లా మరియు చార్జ్ స్థాయి అధికారులకు శిక్షణ పూర్తయిందన్నారు. రాష్ట్రంలో ప్రతి దశకు 2,200 కంటే ఎక్కువ శిక్షణ బ్యాచ్‌లు నిర్వహించబడుతున్నాయన్నారు. సిబ్బందికి ట్రైనింగ్ ఇచ్చేందుకు 3 నేషనల్ ట్రైనర్లు, 72 మాస్టర్ ట్రైనర్లు, 1,850 ఫీల్డ్ ట్రైనర్లు ఉన్నారన్నారు. సుమారు 1.1 లక్షల (1,10,000+) ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లు, 3,500కు పైగా ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. ఈసారి జనగణన పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడుతుందని,ాాఅనతీశీఱఅ మరియు ఱూా మొబైల్ యాప్‌ల ద్వారా డేటా సేకరణ జరుగుతుందన్నారు. ఈ యాప్‌లు 16 భాషల్లో అందుబాటులో ఉండి, ఆఫ్‌లైన్‌లో కూడా పనిచేస్తాయన్నారు.

డేటా సేకరణలో in-built validation checks ఉండటంతో ఖచ్చితత్వం పెరుగుతుందన్నారు. వెబ్ ఆధారిత పోర్టల్ ద్వారా మొత్తం ప్రక్రియను పర్యవేక్షించడం జరుగుతుం దన్నారు. హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లు వెబ్ మ్యాపింగ్ ద్వారా రూపొందించబడతాయన్నారు. డేటా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వబడిందని, మొబైల్ నుంచి సర్వర్ వరకు end-to-end భద్రత అమలు చేయబడుతుందన్నారు. డేటా సెంటర్లు "Critical Information Infrastructure (CII)"గా గుర్తించబడి ISO/IEC 27001:2022 ప్రమాణాలతో సర్టిఫై చేయబడ్డాయన్నారు. విశ్వసనీయ సంస్థల ద్వారా సెక్యూరిటీ ఆడిట్లు నిర్వహించబడుతున్నాయన్నారు. జనగణన 2027 మొత్తం 16 భాషల్లో నిర్వహించబడుతుంది. అందులో అస్సామీస్, బెంగాలీ, ఇంగ్లీష్, గుజరాతీ, హిందీ, కన్నడ, కొంకణి, మలయాళం, మణిపురి, మరాఠీ, నేపాలీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు మరియు ఉర్దూ భాషలు ఉన్నాయన్నారు. మొత్తం మీద జనగణన 2027 ఒక సమగ్ర, సాంకేతికత ఆధారిత, భద్రతతో కూడిన విస్తృత కార్యక్రమని, ప్రజలు స్వీయ-గణన ద్వారా లేదా ఎన్యూమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు సహకరించడం ద్వారా ఈ మహత్తర కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నిర్ణయాధికారంలో నారీ శక్తి : భారత ప్రజాస్వామ్యానికి కొత్త దిశ : శోభా కరంద్లాజే



నేను మొదటిసారి కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నప్పుడు, ఆ హాల్‌లోని వారిని చూసి లెక్కించాను. అక్కడున్న మహిళలను వేళ్ల మీద లెక్కపెట్టవచ్చు. ఆ దృశ్యం నాపై బలమైన ముద్ర వేసింది. అది నా వ్యక్తిగత విజయంగా కాకుండా, ప్రజా రంగంలో మహిళలు ఇంకా ఎంత సుదీర్ఘ దూరం ప్రయాణించాలో గుర్తుచేసే ఒక స్పష్టమైన హెచ్చరికలా అనిపించింది. నాది కోస్తా కర్ణాటకలోని పుత్తూరు సమీపంలో ఉన్న ఒక చిన్న గ్రామం. గొప్ప సంప్రదాయ విలువలు కలిగిన ఈ ప్రాంతంలో మహిళలు ఎప్పుడూ వారి ధైర్యాన్ని, పట్టుదలను చాటుతూనే ఉంటారు. అలాంటి వారి శక్తిని ప్రజా జీవితంలోకి మళ్లించడం అంటే ఏమిటో, కేవలం పలువురు మాత్రమే నడిచిన దారిలో ప్రయాణించడం ఎంత కష్టమో, అలాగే ప్రతి మహిళలకు అదే స్ఫూర్తితో, ఒకే విధమైన అవకాశం ఎలా లభించదో, నాకు తెలుసు. నారీ శక్తి వందన్ అధినియం ఇప్పటికే ఆమోదం పొందింది. సెప్టెంబర్ 2023లో పార్లమెంటు దీనిపై తన నిర్ణయాన్ని ప్రకటించింది; రాజ్యాంగ సవరణ కూడా పూర్తయింది. అయితే..ఇచ్చిన మాటను నిలబెట్టుకునే అసలు సవాలు ఇప్పుడే మొదలవుతుంది. ప్రజల ప్రాతినిధ్యమే నిజమైన ప్రజాస్వామ్యం. భారతదేశంలో 67 కోట్ల మంది మహిళలు ఉన్నారు. కానీ దశాబ్దాలుగా మన చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం కేవలం 15 శాతానికే పరిమితమైంది. సగం జనాభాను నిర్ణయాధికార ప్రక్రియకు దూరంగా ఉంచే ఏ దేశాన్నైనా పూర్తి స్థాయి ప్రజాస్వామ్యమని పిలవలేము; అది ఇంకా అభివృద్ధి చెందుతున్న వ్యవస్థగానే మిగిలిపోతుంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి నారీ శక్తి వందన్ అధినియం ఒక కీలకమైన అడుగు. అయితే, కాగితం మీద ఉన్న చట్టానికి విలువుండాలంటే అది సమర్థవంతంగా అమలు కావాలి. ముందుగా జనగణన జరగాలి, ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజన పూర్తయి, పార్లమెంటులో, ప్రతి రాష్ట్ర అసెంబ్లీలో మూడో వంతు స్థానాలు మహిళలకు దక్కాలి. చట్టాలు చేసే చోట మహిళలు ఉన్నప్పుడు, ఆ చట్టాల ప్రాధాన్యతలు మారుతాయి. దశాబ్దాల క్రితమే పంచాయతీ రాజ్ సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించడం వల్ల వచ్చిన మార్పులను మనం గమనించవచ్చు. అక్కడ నీరు, ఆరోగ్యం, విద్య, శిశు పోషణ వంటి అంశాలకు ఎక్కువ నిధులు కేటాయించారు. అవినీతి తగ్గడమే కాకుండా, సమాజం పట్ల జవాబుదారీతనం పెరిగింది. ఇదంతా ఏదో యాదృచ్ఛికంగా జరిగింది కాదు; అధికారంలో సరైన ప్రాతినిధ్యం ఉంటే వచ్చే ఫలితమే ఇది. చక్రబంధాన్ని ఛేదించడం: మహిళలు "తమ సొంత ప్రతిభతో" పైకి రావాలనే వాదనను నేను విన్నాను. ఆ భావనను నేను గౌరవిస్తాను, కానీ ఆ ప్రాతిపదికను నేను అంగీకరించను. ప్రతిభ అనేది శూన్యం నుంచి రాదు. ఎక్కడైతే అవకాశం ఉంటుందో, అక్కడ మాత్రమే ప్రతిభ వికసిస్తుంది. తరతరాలుగా సామాజిక, ఆర్థిక మరియు సాంస్కృతిక అడ్డంకులు ప్రతిభావంతులైన మహిళలను రాజకీయాలకు దూరంగా ఉంచాయి. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఎప్పుడూ బలమైన పరిచయాలు, రాజకీయ వారసత్వం మరియు ఇంటి బాధ్యతల నుండి విముక్తి ఉన్నవారికే అనుకూలంగా ఉంటూ వచ్చింది. మరోవైపు, మహిళలకు ఇవేవీ అందుబాటులో లేవు. రిజర్వేషన్ అనేది ప్రతిభను తగ్గించదు. ప్రతిభకు ఉన్న అడ్డును తొలగిస్తుంది. మొదట్లో మహిళలు పెద్ద సంఖ్యలో పంచాయతీల్లోకి ప్రవేశించినప్పుడు వారిని చాలామంది తక్కువ చేసి చూశారు. కానీ కాలక్రమేణా, అనేక అధ్యయనాల్లో వారు తమ పురుష సహచరుల కంటే సమర్థవంతంగా, ప్రజలకు అందుబాటులో ఉంటూ, నిజాయితీగా పని చేస్తున్నారని స్వయంగా వారి గ్రామాలే ధృవీకరించాయి. మహిళలకు సరైన అవకాశం ఇస్తే, వారు కేవలం పాల్గొనడమే కాదు... ముందుండి నడిపిస్తారు. విధాన రూపకల్పనలో దీని ప్రాముఖ్యత: ప్రభుత్వంలో నాకున్న సుదీర్ఘ అనుభవాన్ని బట్టి ఒకటి మాత్రం చెప్పగలను. నిర్ణయాలు తీసుకునే చోట ఎవరైతే ఉన్నారో వారిని బట్టే అక్కడి నిర్ణయాలు జరుగుతాయి. అందుకే.. మహిళా శాసనకర్తలు ఉన్నప్పుడు, మాతృత్వ ఆరోగ్య నిధుల వంటి వాటిలో కోత విధించకుండా గట్టిగా పోరాడుతారు. అమలులో ఉన్న విధానాలు మహిళలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వారు గుర్తించగలరు. పురుష సహచరులు గమనించలేని నియోజకవర్గ సమస్యలను మహిళలు అర్థం చేసుకోగలరు. పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలలో 33% రిజర్వేషన్ అంటే, మొదటిసారిగా మహిళల గొంతుకలు ఏదో అరుదుగా వినిపించేవి కావు, అవి వ్యవస్థలో భాగమైపోతాయి. శాశ్వతమవుతాయి. ఇక వాటిని విస్మరించడం ఎవరికీ సాధ్యం కాదు. నారీ శక్తి: దార్శనికత నుంచి చట్టం వరకు: మహిళల పూర్తి, సమాన భాగస్వామ్యం లేకుండా భారతదేశం తన పూర్తి సామర్థ్యాన్ని చాటుకోలేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎప్పటి నుంచో నమ్ముతున్నారు. ఇది కేవలం మాటలకే పరిమితం కాలేదు; 'బేటీ బచావో బేటీ పఢావో' నుంచి జన్ ధన్, ఉజ్వల, పీఎం ఆవాస్ యోజన వరకు మహిళలకు పెద్దపీట వేయడం వెనుక ఉన్న బలమైన నమ్మకం ఇది. ఆయన 'నారీ శక్తి'ని ఒక నినాదంగా కాకుండా, 'వికసిత భారత్'కు పునాదిగా భావిస్తారు. మహిళా సాధికారతను కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం చేయకుండా, ప్రభుత్వ పాలనా నిర్మాణంలోనే భాగం చేయడం ద్వారా ఆ దార్శనికతకు 'నారీ శక్తి వందన్ అధినియం' ఒక సంపూర్ణ రూపం ఇచ్చింది. పార్టీలకు అతీతంగా నా సహచరులకు ఒక విన్నపం: ఇది మనందరికీ సంబంధించిన సందర్భం. ఏ ఒక్క పార్టీకో కాకుండా, ఒక వ్యవస్థగా పార్లమెంటుకు దక్కిన గౌరవం. ప్రభుత్వంలోని ప్రతి స్థాయిలో దేశానికి సేవలందించిన ఒక మహిళగా నేను మీ అందరినీ కోరుతున్నాను. భారత ప్రజాస్వామ్యం మరింత పటిష్టంగా, పరిపూర్ణంగా మారాలని మనందరం కోరుకుంటున్నామని నేను నమ్ముతున్నాను. ఇప్పుడు మనం భారతీయ మహిళల పట్ల చూపించాల్సిన బాధ్యత... ఆలస్యం చేయకుండా జనగణనను నిర్వహించడం, నియోజకవర్గాల పునర్విభజనను పూర్తి చేయడం, ఒక్క రోజు కూడా వృధా కాకుండా చూడటం.

ఈ చట్టం అమలు, రిజర్వ్ సీట్ల మార్పిడి, ప్రాక్సీ అభ్యర్థులు వంటి విషయాలపై ఉన్న ఆందోళనలను నేను అర్థం చేసుకోగలను. ఇవి చర్చించాల్సిన అంశాలే, కానీ వీటికి తక్షణ పరిష్కారం చూపాలనేది నా ఆకాంక్ష. ఈ చట్టం వెనుక ఉన్న సిద్ధాంతం సరైనది, దీని అవసరం ఎంతో ఉంది. పరిపూర్ణత కోసం వేచి చూస్తూ, ఒక గొప్ప మార్పుకు అడ్డుపడకూడదని నా విన్నపం. న్యాయబద్ధంగా ఉండాలని కోరుకునే దేశం: సెప్టెంబర్ 2023లో ఒక చరిత్ర సృష్టించబడింది. కానీ ఆ తర్వాత మనం చేసే పనులను బట్టే ఆ చరిత్రకు ఒక అర్థం ఉంటుంది.

న్యాయబద్ధంగా ఉండాలనుకునే ఏ దేశమైనా, తాను చేసిన చట్టాలను నిబద్ధతతో అమలు చేస్తుంది. దేశానికి సేవ చేయాలనుకునే ప్రతీ యువతి కోసం, ఇప్పటి వరకు సరైన వేదిక దొరకని నాయకురాలి కోసం, తమ గొంతు వినిపించే అవకాశం రాని ప్రతీ మహిళ కోసం... మనం చర్యలు తీసుకోవాల్సిన సమయమిదే. ఈ చట్టాన్ని అమలు చేయండి. పాలనలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచండి. యావత్ భారతదేశం దీనికోసం ఎదురు చూస్తోంది.

**(రచయిత: కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు మరియు కార్మిక & ఉపాధి శాఖ సహాయ మంత్రి)**

# వీఎస్‌యూలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 135వ జయంతి

## - రాజ్యాంగ విలువల పరిరక్షణ యువత బాధ్యత : వి సి









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (విఎస్‌యూ) ప్రాంగణంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి (విసి) ఆచార్య అల్లం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

**సమాజ నిర్మాణానికి ఆయన ఆలోచనలే దిక్సూచి**

ఈ సందర్భంగా విసి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆధునిక భారత సమాజ నిర్మాణానికి అంబేద్కర్ ఆలోచనలు దిక్సూచిలాంటివని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం, విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన అలుపెరగని కృషి చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత నేటి యువతపైనే ఉందని, విద్యార్థులు బాబాసాహెబ్ ఆశయాలను ఆచరణలో పెట్టి నవ సమాజ నిర్మాణానికి పూనుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్. విజయ ప్రసంగిస్తూ.. అంబేద్కర్ చూపిన విద్యామార్గమే సమాజంలో అందరికీ సమాన అవకాశాలను చేరువ చేస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, క్రమశిక్షణతో కూడిన సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సమాజంలోని అసమానతలను పారద్రోలడంలో యువత ముందు వరుసలో నిలబడాలని ఆకాంక్షించారు.

**ఘనంగా పుస్తకావిష్కరణ**

ఈ వేడుకల్లో భాగంగా విశ్వవిద్యాలయ పొలిటికల్ సైన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి చెందిన అధ్యాపకుడు డాక్టర్ ఎం. ఓబులపతి రచించిన "Dr.B.R.Ambedkar Ideology and struggles need for modern india" అనే గ్రంథాన్ని విసి ఆచార్య అల్లం శ్రీనివాసరావు లాంఛనంగా ఆవిష్కరించారు. ఆధునిక భారతదేశ నిర్మాణంలో అంబేద్కర్ సిద్ధాంతాల ఆవశ్యకతను, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను ఈ పుస్తకంలో రచయిత విశదీకరించిన తీరును వక్తలు ప్రశంసించారు.

ఈ జయంతి వేడుకల్లో విశ్వవిద్యాలయ అధ్యాపకులు ఆచార్య జి. విజయ ఆనంద కుమార్ బాబు, డాక్టర్ ఎం. హుసేనయ్య, డాక్టర్ జె.విజేత, డా శ్రీకన్య, సహాయక రిజిస్ట్రార్ డాక్టర్ సుజయ్ కుమార్ ఇతర బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని విద్యార్థులంతా ముక్తకంఠంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో ముగిసింది.

# లెగసీ వేస్ట్ తొలగింపుపై స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ సమీక్ష

## - జూన్ నాటికి డంప్ యార్డులు మొత్తం క్లీన్ చేయాలి - జూలై నాటికి ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లు ప్రారంభించాలని ఏజన్సీలకు ఆదేశాలు



**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలోని లెగసీ వేస్ట్‌ని వెంటనే తొలగించాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ప్రైవేటు ఏజన్సీలను ఆదేశించారు. అమరావతిలోని స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ కార్యాలయంలో కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్(ఎండీ) బి.అనిల్ కుమార్ రెడ్డితో కలిసి ప్రైవేటు ఏజన్సీల ప్రతినిధులతో వివిధ పనులు జరుగుతున్న తీరును పట్టాభిరామ్ సమీక్షించారు. లెగసీ వేస్ట్ తొలగింపు, రవాణా సౌకర్యాలు, ఆర్డీఎఫ్(ఘన వ్యర్థాల నుంచి మండే పదార్థాలను వేరుచేయడం), ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ల ఏర్పాటు, వాటి కోసం స్థలాల సేకరణ, ఆయా ప్రదేశాలలో మట్టిని ల్యాబ్ లకు పంపించడం... మొదలైన విషయాలను లోతుగా సమీక్షించారు. తిరుపతి, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, ధర్మవరం, పుట్టపర్తి, రాజంపేట, ఆదోని, పార్వతీపురం, పాలకొల్లు, నిడదవోలు... తదితర నగరాలు, పట్టణాలలో పరిస్థితులను ఏజన్సీల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఏజన్సీలు మందకోడిగా పనులు చేయడం పట్ల చైర్మన్ పట్టాభిరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు వేగవంతం చేయడానికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రాష్ట్రంలో పారిశుద్ధ్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టిపెట్టారని, పనులలో వేగం పెంచాలని ఆదేశించారు. కొన్ని చోట్ల లెగసీ వేస్ట్ పూర్తిగా తొలగించకుండా, దానిపైనే ఫ్రెష్ వేస్ట్ వేస్తున్నారని తెలుసుకుని, అది సరైన పద్ధతికాదని చెప్పారు. డంప్ యార్డుల నుంచి తొలగిస్తున్న లెగసీవేస్ట్ ని ఎక్కడికి తరలిస్తున్నారో ఆ వివరాలను కూడా రిపోర్ట్ లో పొందుపరచాలన్నారు. ఎక్కడైతే ప్రాసెసింగ్ సెంటర్ల ఏర్పాటుకు భూముల లభ్యత సమస్య ఉందో, ఆయా జిల్లాల కలెక్టర్లతో, ఎమ్మెల్యేలతో తాను మాట్లాడతానని చైర్మన్ పట్టాభిరామ్ చెప్పారు. పలుచోట్ల ఏజన్సీలు లెగసీ వేస్ట్ తొలగింపు పనులు ప్రారంభించకపోవడం పట్ల కార్పోరేషన్ ఎండీ బి.అనిల్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 21వ తేదీ లోపల పనులు ప్రారంభించని ఏజన్సీల ఒప్పందం రద్దుకు సిఫారసు చేయడానికి తాము వెనుకాడబోమన్నారు. జూన్ నాటికి పనులు మొత్తం పూర్తి చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే, వెంటనే తమకు తెలియజేయాలని ఆయన ఆదేశించారు. ఒక పక్క లెగసీవేస్ట్‌ని తొలగిస్తూ, మరోపక్క వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని అనిల్ కుమార్ రెడ్డి చెప్పారు.

# రాయపూడిలోని ఏపిసిఆర్‌డిఏ ప్రధాన కార్యాలయం వద్ద అన్నక్యాంటీన్‌ను ప్రారంభించిన కమిషనర్ వి.విజయరామరాజు





**అమరావతి, (రాజధాని వార్తలు):** ప్రజారాజధాని అమరావతి–రాయపూడిలోని APCRDA ప్రధాన కార్యాలయం వద్ద సిద్ధమైన అన్నక్యాంటీన్ సేవలను కమిషనర్ వి.విజయరామరాజు బుధవారం ప్రారంభించారు. APCRDA అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవతేజ IASతో కలసి అన్నక్యాంటీన్‌ను కమిషనర్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కమిషనర్ అడిషనల్ కమిషనర్, APCRDA ఇంజినీర్–ఇన్–చీఫ్ ఆర్.గోపాలకృష్ణ రెడ్డి, అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చీఫ్ ఇంజినీర్ సిహెచ్. ధనుంజయ తో కలసి అన్నక్యాంటీన్‌లో భోజనం చేశారు. అమరావతి– రాయపూడిలో APCRDA ప్రధాన కార్యాలయంతో పాటు మున్సిపల్ శాఖ పరిధిలోని పలు కార్యాలయాలు కొలువుదీరిన నేపథ్యంలో అన్నక్యాంటీన్ ఏర్పాటు కావడంతో ఆయా కార్యాలయాలలో పని చేసే సిబ్బందికి వెసులుబాటు కలగనుంది.

# భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జన్మ దినోత్సవం నిర్వహించిన అంబేద్కర్ బాలల పార్లమెంట్ గ్రూప్ సభ్యులు






**తాడేపల్లి, (రాజధాని వార్తలు):** తాడేపల్లి మండలం డోలస్ నగర్ ఏరి యాలో ఉన్న అంబేద్కర్ బాలల పార్లమెంట్ పిల్లలు ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ జన్మ దినోత్సవం నిర్వహించారు మంగళవారం ఉదయం స్థానిక సినిమా హాల్ సెంటర్ డోలస్ నగర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని పూలదండ వేసి అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని తెలుసుకున్నారు.గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిబ్బంది అత్తోట పోతురాజు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్తగా, మొదటి న్యాయ మంత్రిగా చరిత్రలో నిలిచి పోయారని దళితుల హక్కుల కోసం 'బహిష్కృత అణగారిన వర్గాల ఆశా జ్యోతి, భారత రాజ్యాంగ రచనకు నేతృత్వం వహించి పూర్తి చేసిన ప్రపంచ మేధావి అని 1956లో బౌద్ధమతాన్ని స్వీకరించడం ఆయన జీవితంలోని ముఖ్యమైన, విప్లవాత్మకమైన సంఘటన అని 1891 ఏప్రిల్ 14 న మధ్యప్రదేశ్‌లోని మహూలో అంబేద్కర్ జన్మించారని కొలంబియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి గౌరవ డాక్టరేట్ డిగ్రీలు పొందారని సామాజిక న్యాయ పోరాటం కోసం 1927లో మహాద్ సత్యాగ్రహం చాదార్ ట్యాంక్ నీటి కోసం చేసిన హిందువుగా పుట్టాను, కానీ హిందువుగా చనిపోను' అని ప్రకటించారు అని 1947 స్వతంత్ర భారతదేశ మొదటి న్యాయ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి, రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్‌గా రాజ్యాంగాన్ని రూపొందించారు అని ఆయన స్ఫూర్తితో మీరు కూడా అలాగే అభివృద్ధి చెందాలని పిల్లలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ సిబ్బంది అత్తోట పోతురాజు పెద్దిపాగ అనీల్ కుమార్, అంబేద్కర్ బాలల పార్లమెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయుడు అంబేద్కర్

**- ఘనంగా 135 జయంతి వేడుకలు : జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల**





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలు అజరామరమని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు డాక్ యార్డ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు కొనియాడారు. మంగళవారం డాబా గార్డెన్స్ ఎల్ఐసి బిల్డింగ్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి గంట్ల శ్రీనుబాబు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే మరికొన్ని ప్రాంతాల్లో కూడా అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పి, సంఘ సంస్కర్త ఎంతోమంది హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారు అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శప్రా యంగా నిలిచిందన్నారు.

ఎన్నో దేశాలు నేటికీ భారత రాజ్యాంగాన్ని చూసి తమ రాజ్యాంగాలను సరిదిద్దుకుంటున్నట్టు చెప్పారు. అపారమైన మేధస్సుతో ఉన్నత విద్యను అభ్యసించిన అంబేద్కర్ స్వతంత్ర భారతదేశపు మొదటి న్యాయశాఖ మంత్రిగా, అంటరా నితనం నిర్మూలనకు సమానత్వం కోసం కృషి చేసిన మహనీ యుడిగా చరిత్రలో నిలిచిపోయారు అన్నారు. నేటి తరం నాయకులకు అంబేద్కర్ ఆదర్శప్రాయుడు అన్నారు. ఆయా కార్యక్రమాల్లో గంట్ల శ్రీను బాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసిన మత్స్యకాల సంఘాల నాయకులు

**- పట్టపు కులానికి మద్దతు తెలియజేస్తున్నామని వెల్లడి - మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తోంది - వివిధ సమస్యలను ఎంపీకి వివరించిన నాయకులు**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మత్స్యకారుల సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం నెల్లూరులోని విపిఆర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య నేతలు కలిసి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి పలు అంశాలపై వినతి పత్రం అందజేశారు. తీరంలోని అనేక సమస్యలను పరిశీలించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించే దిశగా సమాఖ్య ప్రయత్నం చేస్తోందన్నారు. రాష్ట్రంలో 14 మత్స్యకార ఉపకులాలో ఒక కులమైన పట్టపు సామాజిక వర్గానికి రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య సంపూర్ణ మద్దతు తెలిపినట్లు వివరించారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఎంపీ వేమిరెడ్డి దృష్టికి తీసుకు వచ్చారు. బోట్ల విషయంలో శాశ్వత పరిష్కారం కొరకు తమిళనాడు, పాండిచ్చేరి ప్రభుత్వాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చించి ఆ బోట్లు రాకుండా ఇరు రాష్ట్రాల బోట్ల అసోసియేషన్‌తో చర్చలు జరపాలన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ అందుబాటులో ఉన్న నేపథ్యంలో స్థానిక మత్యకారులకు 50 బోట్లు కొనుగోలుకు 20% సబ్సిడికి ప్రత్యేక నిధులు మంజూరు చేయవలసినదిగా కోరారు. రామాయపట్నం పోర్టుకి అనుబంధంగా వస్తున్న బి.పి.సి.యల్, ఇండోసోల్ సోలార్ వంటి పరిశ్రమలలో స్థానిక మత్సకారులకు 45% ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు. అంతేకాక కలుషిత జలాలు పరిశ్రమల వారు సముద్రంలో కలవకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు.

మత్సకారుల సముద్ర వేటకు ఉపయోగపడే నది ముఖ ద్వారాలలో పూడికతీత పనులు ప్రారం భించేలా చూడాలన్నారు. సుమారు 2.50 లక్షల జనాభా కలిగిన పట్టపు సామాజిక వర్గానికి పట్టపు కార్పోరేషన్ ఏర్పాటు చేసేలా ప్రయత్నించాలన్నారు. ఎంపీని కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అర్జున్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల వాసు, జిల్లా అధ్యక్షులు వావిళ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నందు ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడమైనది. అంబేద్కర్ పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడమైనది అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలు గురించి ఆయన రాసిన రాజ్యాంగం గురించి సభ్యులందరూ చాలా చక్కగా మాట్లాడడం జరిగినది.

ఈ కార్యక్రమముతో పాటు ఎంజీఎఫ్‌గా 8 మంది సభ్యులు మరియు సిల్వర్ డోనర్‌గా 3 సభ్యులు ఫెలోషిప్‌ను తీసుకోవడమైనది. ఈ కార్యక్రమంలో అధ్య క్షులు షేక్ నసీర్ అహ్మద్, 203 గవర్నర్ నలుబోలు బలరామయ్య నాయుడు, గౌరవ అధ్యక్షులు బి రదవోలు రామ్మోహన్ రెడ్డి, ఏకొల్లు రాఘవరెడ్డి, రావూరి సుబ్బారావు, కొండూరు సుబ్బారావు, సూరినేని శ్రీనివాసులు నాయుడు, మాగంటి ప్రసాద్, యుగోవర్ధన్, ఎమ్ మన్మోహన్, బొడ్డు భాస్కర్ నాయుడు, మదమంచి వెంకటేశ్వర్లు, మన్నేపల్లి సురేష్, యరమాక శ్రీనివాసులు రెడ్డి, ఆరే చినపుల్లయ్య నాయుడు, గంగినేని శ్రీనివాసులు నాయుడు, పాముల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన ఉండాలి : ఎమ్మెల్యే సునీల్ కుమార్



**గూడూరు, (రాజధాని వార్తలు):** అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రభుత్వం ప్రతి సంవత్సరం అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తుందని ప్రజలందరూ అవగాహన పెంచు కోవాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. మంగళవారం గూడూరు పట్టణంలోని అగ్నిమాపక కేంద్రం వద్ద అగ్నిమాపక వారోత్సవాలను ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఆర్డీవో సత్యనారాయణలు ప్రారంభించారు. అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు జాగ్రత్తలు తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారోత్సవాలు నేటి నుండి నిర్వహిస్తున్నారని అన్నారు అనేక అగ్ని ప్రమాదాల్లో ప్రాణ ఆస్తి నష్టం పలు ప్రాంతాల్లో జరిగిందని వీటిని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు ఆర్డీవో సత్యనారాయణ మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో అగ్ని ప్రమాదాలు జరిగే అవకా శం ఉందని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్త లపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో అగ్నిమాపక శాఖ అధికారి రమణయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, భారతి, గురవయ్య, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

**- జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తీగల చంద్రశేఖర్ రావు**



**గూడూరు, (రాజధాని వార్తలు):** సమాజంలోని అంటరానితనాన్ని నిర్మూ లించేందుకు అంబేద్కర్ కృషి చేయడంతో పాటు, రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చందశేఖర్‌రావు కొనియాడారు. డాక్టర్ బీ.వర్.అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మం గళవారం గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప మహనీ యుడు అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగంలో అయన కల్పించిన హక్కులు మహిళలు, బలహీనవర్గాల ప్రజలందరికీ అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత అంబేద్కర్ ఆశ యాల కోసం నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జనసేన పార్టీ గూడూరు నియోజకవర్గ పిఓసి కె.మోహన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని కొనియాడారు. అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సాయికిరణ్, వంశీ కృష్ణ, సాయికృష్ణ, వసంత్, వీర మహిళ తులసి, లీగల్ సెల్

# సంపాదకీయం

## నవ భారత నిర్మాణానికి నారీశక్తి ఊతం!

మహిళా సాధికారత సనాతన భారతంలో కొత్త భావన కాదు. మన సంస్కృతిలో ఇది వేల ఏళ్లుగా ఉన్న ఆచరణ. వేదకాలంలో మహిళలు జ్ఞానంలో, ధర్మంలో, సమాజ నిర్మాణంలో, అభివృద్ధిలో, వేదాంత చర్చలలో ప్రధాన పాత్ర పోషించారు. ఉభయ భారతి, గార్గి, మైత్రేయి వంటి మహోనుభావురాళ్లు సమాజానికి మార్గదర్శకులయ్యారు. "యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతాః" అనే భావం మహిళలకు భారత సంస్కృతిలో ఉన్న గౌరవాన్ని స్పష్టం చేస్తోంది. కాల క్రమేణా విదేశీ దాడులు, సామాజిక మార్పులు, వలస పాలన వంటి కారణాల వల్ల మహిళల స్థానం క్రమంగా తగ్గింది. స్వాతంత్ర్యం తర్వాత రాజ్యాంగం సమానత్వాన్ని ఇచ్చినా, రాజకీయ ప్రాతినిధ్యం మాత్రం తక్కువగానే ఉంది. మహిళా రిజర్వేషన్ గురించి ఎన్నో దశాబ్దాలుగా చర్చలు జరిగాయి కానీ అమలు కాలేదు. ఈ లోటు ప్రజాస్వామ్యంలో అసమతుల్యతను కలిగించింది. 2023 సెప్టెంబర్ 19న మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. సెప్టెంబర్ 20న లోక్‌సభ ఆమోదించింది, సెప్టెంబర్ 21న రాజ్యసభలో ఆమోదం పొందింది. అనంతరం రాష్ట్రపతి ఆమోదంతో ఇది చట్టంగా మారింది. ఈ చరిత్రాత్మక నిర్ణయం భారత రాజకీయ చరిత్రలో ఒక కీలక మలుపు. భారత ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో ఈ బిల్లు కేవలం ఆమోదం పొందడమే కాదు, ప్రత్యేక పార్లమెంట్ సమావేశంలో మరింత స్పష్టతతో అమలు దిశగా ముందుకు సాగింది. తన ప్రసంగంలో మోదీజీ మహిళా శక్తిని దేశ అభివృద్ధికి కీలక శక్తిగా పేర్కొన్నారు. ఇప్పటి వరకు లోక్‌సభలో మహిళల ప్రాతినిధ్యం సుమారు 14శాతం మాత్రమే ఉండేది. రాష్ట్ర అసెంబ్లీలలో ఇది సాధారణంగా 8శాతం నుంచి 10శాతం మధ్యలోనే ఉంది. ప్రపంచ సగటు మహిళల ప్రాతినిధ్యం పార్లమెంట్లలో సుమారు 26శాతం వరకు ఉంది. ఈ సంఖ్యలు మన దేశంలో ఉన్న లోటును స్పష్టంగా చూపిస్తున్నాయి. కానీ ఇప్పుడు అమలు కాబోతున్న 33శాతం ప్రపంచంలోనే భారత మహిళను శక్తిమంతం చేస్తుంది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ద్వారా ఈ బిల్లును వేగంగా ముందుకు తీసుకెళ్లడం, 2029 నాటికే అమలు దిశగా స్పష్టమైన సంకల్పాన్ని చూపిస్తోంది. ఇది కేవలం చట్టపరమైన ప్రక్రియ కాదు, ఇది ఒక దిశానిర్దేశం. మహిళల ప్రాతినిధ్యం పెరగడం అనేది కేవలం సంఖ్యల విషయం కాదు. ఇది పాలనలో నాణ్యతను పెంచే అంశం. మహిళలు సమాజ సమస్యలపై లోతైన అవగాహనతో, సున్నితమైన దృక్పథంతో నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం, విద్య, సంక్షేమం వంటి ముఖ్య రంగాల్లో మరింత సమగ్రమైన విధానాలు అమలవుతాయి. ఈ బిల్లుతో సామాజికంగా మహిళల భద్రత, గౌరవం, హక్కులపై మరింత దృష్టి పెరుగుతుంది. ఆర్థికంగా మహిళల భాగస్వామ్యం పెరిగి దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. పాలనలో సమానత్వం పెరిగి ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. సాంస్కృతికంగా కూడా ఇది మన పురాతన విలువలకు అనుగుణంగా "శక్తి" భావనను మళ్లీ స్థాపిస్తుంది. ఈ మహిళా రిజర్వేషన్ బిల్లు మన సంస్కృతి, ఆధునికతల మధ్య ఒక బలమైన సేతువుగా నిలుస్తోంది. ఇది కేవలం స్థానాల కేటాయింపు కాదు. ఇది సమానత్వానికి, శక్తిమంతమైన భారత నిర్మాణానికి ఒక దిశా నిర్దేశం.

## బి.ఆర్.అంబేద్కర్ జయంతికి ఘన నివాళులు అర్పించిన మూడవ డివిజన్ టిడిపి నాయకులు




**నెల్లూరు, (జనకాంక్ష):** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పునస్కరించుకొని రాష్ట్ర మంత్రి నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు నగరంలోని విఆర్సి కేంద్రం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి టీడీపి నేతలు ఘనంగా పూలమాలలు వేసి నివాళులను అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపి నేతలు. బీసీ 3వ డివిజన్ అధ్యక్షురాలు కొ మారి విజయమ్మ, కొమారి వేణుగోపాల్ డివిజన్ ఐకాన్ టిడిపి నేత ముడియాల నారాయణరెడ్డి యూనిట్ ఇంచార్జి పులుసు వాసు టిడిపి నాయకులు వాకా నాగరాజు రెడ్డి, మాత, ఈ సందర్భంగా బీసీ మహిళా సంఘం టీడీపి నాయకురాలు కొమారి విజయమ్మ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను, రాజ్యాంగంలో హక్కులు కల్పనకు పోరాటం చేసి బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన అంబేద్కర్ కే సాధ్యం అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి నేతలు అన్ని వర్గాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 18న సౌత్ జోన్‌లో బహిరంగ వేలం నిర్వహణ

### - సౌత్ జోన్ జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ సౌత్ జోన్‌లో షాపు రూములు, రెండు కళ్యాణ మండపములు, మూడు మార్కెట్లకు లీజు గజిట్ నోటిఫికేషన్ నెంబర్ 18/2026 నందలి నిబంధనలు ప్రకారం అత్యవసర షార్ట్ నోటీసు 17.03.2026 ద్వారా ఇచ్చిన షరతులకు లోబడి అప్పగించిన తేదీ నుండి మూడు సంవత్సరాల పరిమితికి గుత్తకిచ్చుటకుగాను ఏప్రిల్ 18న తేది ఉ.గం.11.00 లకు సౌత్ జోన్ కార్యాలయం నందు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగునని సౌత్ జోన్ జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

షాపు రూముల వివరములు:

1) డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయము (గ్రౌండ్ ఫ్లోర్) (వార్డు నెం.35, నియర్ స్ప్రింగ్ రోడ్):- 8, 9, 10, 11(SC), 12, 13(PH) & 15 (SC).

2) డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయము (మొదటి అంతస్తు) (వార్డు నెం.35, నియర్ స్ప్రింగ్ రోడ్):-2(SC), 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11(SC), 12, 13(PH), 14(ST), 15 (SC).

3) జగదాంబ వాణిజ్య సముదాయము (వార్డు నెం.31):-3, 5(PH), 11, 12, 14 & 13(ST)

4) పాత బస్ స్టాండ్ ఫేస్-2 (వార్డు నెం.35):- 1, 2, 3(PH), 4, 5, 6, 7(SC), 8, 9(ST), 10, 11, 12(SC), 13, 14.

5) పాత బస్ స్టాండ్ ఫేస్-2 (వార్డు నెం.35):- 5 (SC).

6) పద్మనగర్ వాణిజ్య సముదాయము (వార్డు నెం.39, లక్ష్మిటాకీస్ దగ్గర):-3, 6, 7, 11(General), 4 (SC), 12 (SC) & 8 (SC).

7) సూర్యబాగ్ వాణిజ్య సముదాయము (వార్డు నెం.31, నియర్ జివిఎంసి జోనల్-4 ఆఫీసు):- 9 (ఫస్ట్ ఫోర్).

8) టి.ఎస్.ఆర్ కాంప్లెక్స్ వాణిజ్య సముదాయము (వార్డు నెం.31):-19, 21, 33, 37(General).

9) డైమండ్ పార్క్ వాణిజ్య సముదాయము:- 09 (పస్ట్ ప్లోర్).

11).ఆశీల్ మెట్ట వాణిజ్య సముదాయము:- 1, 6 (జనరల్), 10 (ఎస్.సి), 13 (పి.హెచ్).

మార్కెట్లు వివరములు:

1) రెల్లివీధి (రోడ్ సైడ్) ఫిష్ మార్కెట్.

2) నెహ్రూ బజార్ మార్కెట్

3) శ్రీనగర్ మార్కెట్.

కళ్యాణ మండపముల వివరములు:

1) సైలాడ పైడితల్లి నాయుడు కళ్యాణ మండపం

2) శ్రీ పొట్టి శ్రీరాములు కళ్యాణ మండపం

పైన తెలిపిన వాణిజ్య సముదాయాములకు, కళ్యాణ మండపములకు, మార్కెట్ల లకు 3 సంవత్సరముల కాల పరిమితికి గుత్తకు ఇచ్చేందుకు తేదీ 18-04-2026 ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ తెలిపారు. సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరావత్తు సొమ్ము తదితర పూర్తి వివరాలకు సౌత్ జోన్ జోనల్ కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలిపారు.

# సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేడ్కర్ చేసిన కృషి మరువలేనిది : గంకల కవిత అప్పారావు యాదవ్




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జీవీఎంసీ 48వ వార్డు ఇందిరానగర్-3లో మంగళవారం బాబా సాహెబ్ బీ ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో 48వ వార్డు మాజీ కార్పొరేటర్, మాజీ జీవీఎంసీ బిజెపి ఫ్లోర్ లీడర్, మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గంకల కవిత అప్పారావు యాదవ్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి గ్రామస్థులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేడ్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. సమాజంలో సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల కోసం అంబేడ్కర్ చేసిన పోరాటం చిరస్మరణీయమని నాయకులు కొనియాడారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఎన్నో త్యాగాలతో దేశానికి రాజ్యాంగ ఫలాలు అంచిన బాబా సాహెబ్ బీ ఆర్ అంబేద్కర్ ను స్మరించుకోవడం, ఆయన ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ ఆలోచనలు కేవలం ఒక కులానికో, వర్గానికో కాదని కులమతాలకు అతీతంగా ఆయన ఆలోచించి అన్ని వర్గాలకు న్యాయం చేశారని, ఎన్నో హక్కులు కల్పించారన్నారు. కార్యక్రమంలో 48వ వార్డు ప్రజలు ఉన్నారు.

# జనగణన-2027 మొదటి దశలో స్వీయ గణనపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

### - ప్రతి పౌరుడు స్వీయ గణనలో పాల్గొనడం బాధ్యతగా భావించాలి

### - ఏప్రిల్ 16 నుండి 30 వరకు 15 రోజుల పాటు స్వీయ గణనపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** దేశవ్యాప్తంగా నిర్వహించబడనున్న జనగణన-2027 కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్ -Self Enumeration) ప్రక్రియకు ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యంత అవసరమని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. భారత ప్రభుత్వం సూచనల మేరకు, స్వీయ గణన ప్రక్రియను సులభతరం చేయుటకు https://se.census.gov.in వెబ్‌సైట్ ద్వారా ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించబడినదని, పౌరులందరూ ఈ స్వీయ గణనలో తప్పకుండా నమోదు చేసుకోవాలని మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా నగర పౌరులకు కమిషనర్ తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, స్వీయ గణనకు సంబంధించి ప్రజల్లో అవగాహన పెంపొందించుటకు 2026 ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు 15 రోజులపాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమాలలో భాగంగా గ్రామాలు, వార్డులు, కాలనీలు, జాతీయ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి ప్రజా ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. స్వయం సహాయక సంఘాలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, విద్యార్థులు, వాలంటీర్ల భాగస్వామ్యంతో ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నామన్నారు. ర్యాలీలు, సమావేశాలు, వీధి నాటకాలు, పోస్టర్లు, పాంప్లెట్లు ద్వారా ప్రచారం చేయబడుతుందని, మీడియా, సోషల్ మీడియా, పలు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా విస్తృత ప్రచారం చేపడుతున్నామన్నారు. ప్రతి కుటుంబం తమ వివరాలను ఖచ్చితంగా https://se.census.gov.in వెబ్‌సైట్ నందు నమోదు చేయడం ద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడగలదని, స్వీయ గణన ప్రక్రియలో పాల్గొనడం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు అన్ని విభాగాల అధికారులు, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జనగణన కార్యక్రమం దేశ ప్రణాళికా రూపకల్పనకు కీలకమైనదని, ప్రజలు పూర్తి సహకారం అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కోరారు.

# నేషనల్ విజేత ప్రణీతకు ఘన సత్కారం



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలం హుస్సేన్ పురం గ్రామానికి చెందిన ముప్పిడ ప్రణీత ఇటీవల నిర్వహించిన కరాటే పోటీల్లో జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించింది. మంగళవారం కాకినాడ జిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షుడు నిమ్మకాయల రంగనాగ్ ఆమెను అభినందించారు. హుస్సేన్‌పురం గ్రామంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కరాటే విభాగంలో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించిన ప్రణీతను దుశ్శాలువ, పూలమాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా రంగనాగ్ మాట్లాడుతూ విద్యార్థులు చదు వుతో పాటు క్రీడల పైనా ఆసక్తి చూపించాలని సూచించారు. భవిష్యత్తులో క్రీడాకారులకు ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్య క్షుడు ముసిరెడ్డి శ్రీరాములు, నాయకులు పోతుల శ్రీనివాస్, చల్లా బుజ్జి, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# నెక్కంటిలో 80 మంది రక్తదానం




**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మండలం జే.తిమ్మాపురం గ్రామంలోని "నెక్కంటి సీ ఫుడ్స్ లిమిటెడ్" చైర్మన్ ఎన్.ఎస్.ఆర్. మూర్తి 70వ జన్మదినం సందర్భంగా వారి నిర్వహణ సిబ్బంది రక్తదాన శిబిరం మంగళవారం నిర్వహించారు. దీనిలో 80 మంది కార్మికులు, ఉద్యోగులు పాల్గొని రక్తదానం చేసి వారి మాన వత్వం చాటారు. మిషన్ అన్నపూర్ణ సహాయ నిధి ద్వారా మట్టే నాగమణి ఆదినారాయణ మెమోరియల్ రోటరీ బ్లడ్ సెంటర్ పెద్దాపురం వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రక్తదాతలకు తక్షణమే బలాన్ని ఇచ్చే పౌష్టికాహారం అందజేశారు. సమాజంలో రక్త కొరత కారణంగా మరియు మరి ముఖ్యంగా ఎండాకాలం రావడంతో బ్లడ్ బ్యాంకుల నందు విపరీతమైన రక్త కొరత కనిపిస్తుందని, ఆ కారణంగా ఈ శిభిరాన్ని ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ శిభిరంలో రోటరీ బ్లడ్ బ్యాంకు వైస్ చైర్మన్ కే.ఎస్.ఆర్.కె.చౌదరి, దేవత రాజేష్ కుమార్, మెడికల్ ఆఫీసర్స్ డా.తాళ్లూరి శేఖర్, డా.తాళ్లూరి గీతా శేఖర్, నాయకులు కాజులూరి నాగరాజు, తోలాపి సత్యనారాయణ, పోతుల వీర్రాజు, నెక్కంటి సీ ఫుడ్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీ మేనేజర్ వుండవల్లి గోపీచంద్, విశ్వనాథ్, నరేష్, విద్య, సాయి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ అన్నదాన కార్యక్రమాలు




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో భాగంగా పలుచోట్ల భారీ అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. సామర్లకోట పట్టణంలోని బ్రౌన్‌పేట డా.అంబేద్కర్ పార్కులో జయంతి వేడుకల్లో భాగంగా యువజన సంఘం ఆధ్వర్యంలో 2 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిసిబి చైర్మన్ తుమారా రామస్వామి (బాబు) విచ్చేసి పాల్గొన్నారు.

తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే పెద్దా పురం మండలం రాయ భూపాలపట్నం గ్రామంలో రాయ భూపాలపట్నం, ఆర్ బి కొత్తూరు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాల సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంకా పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో పలుచోట్ల ఈ అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు నూతలపాటి సత్తిబాబు, రాచపల్లి దీనకుమార్, దూళ్ళ వెంకటరమణ, నక్కా రాజు, మాజీ కౌన్సిలర్ పిట్టా సత్యనారాయణ, అందుగుల జార్జి చక్రవర్తి, జనసేన నాయకులు దొమ్మటి శ్రీనివాసరావు (సరోజ వాసు), పిట్టా జానకి రామారావు, రాజాల శ్రీనివాసు, జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ, నూతలపాటి అప్పారావు, ఆర్బీ పట్నం నాయకులు పాల్గొన్నారు.

# కియారా ఆ రిస్క్ చేస్తుందా?



పాన్ ఇండియా లెవల్‌లో భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న టాక్సిక్ సినిమా ఇప్పుడు కేవలం కంటెంట్ వల్లే కాదు, కాంట్రవర్సీ వల్ల కూడా చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా కియారా అద్వానీ చుట్టూ తిరుగుతున్న ఓ బోల్డ్ సీన్ వివాదం ఇండస్ట్రీలో పెద్ద డిబేట్‌కు దారి తీసింది. ఇప్పటి వరకు గ్లామర్ పాత్రల్లో కనిపించినా, ఎప్పుడూ ఒక లిమిట్‌లోనే ఉన్న కియారా, ఈసారి కథ డిమాండ్ మేరకు ఓ సాహసోపేత సన్నివేశంలో నటించిందనే టాక్ వినిపిస్తోంది. అయితే ఫైనల్ అవుట్‌పుట్ చూసిన తర్వాత, ఆ సీన్ తన పబ్లిక్ ఇమేజ్‌పై ప్రభావం చూపుతుందేమోనని ఆమె ఆందోళన చెందుతూ, దాన్ని తొలగించాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. పెళ్లి తర్వాత హీరోయిన్‌గా తీసుకునే నిర్ణయాల్లో మార్పు వస్తుందా అనే ప్రశ్న కూడా ఈ సందర్భంలో ముందుకు వచ్చింది. పెళ్లి తర్వాత పబ్లిక్ పర్సెప్షన్‌పై ఎక్కువ శ్రద్ధ పెట్టడం సహజమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇదే టైమ్ లో డైరెక్టర్ గీతూ మోహన్‌దాస్ తన కథకు ఆ సీన్ కీలకమని భావిస్తే, హీరోయిన్ కంఫర్ట్ కూడా అంతే ముఖ్యమని మరో వర్గం చెబుతోంది. దీంతో క్రియేటివ్ ఫ్రీడమ్, నటీనటుల వ్యక్తిగత ఇమేజ్ మధ్య ఉన్న సున్నితమైన సమతౌల్యం మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఈ మొత్తం వ్యవహారంలో అసలు హైలైట్ అవుతున్నది బజ్ మరియు రిస్క్. ఒకవేళ ఆ సీన్‌ను సినిమాలో ఉంచితే, రిలీజ్‌కు ముందే భారీ పబ్లిసిటీ రావడం ఖాయం. సోషల్ మీడియాలో ట్రెండింగ్, డిబేట్లు, కాంట్రవర్సీలు.. అన్నీ కలిసి సినిమాకు ఫ్రీ హైప్ తెచ్చే అవకాశం ఉంది. కానీ అదే సమయంలో నెగిటివ్ ట్రోలింగ్, విమర్శలు, ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి వచ్చే రియాక్షన్ కూడా పెద్ద రిస్క్‌గా మారొచ్చు. ఈ హైప్ సినిమాకి ప్లస్ అవుతుందా? లేక అసలు కథను మింగేస్తుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇంకా యష్ లాంటి పాన్ ఇండియా స్టార్ ఈ ప్రాజెక్ట్‌లో ఉండటం వల్ల ఈ వివాదం ప్రభావం మరింత పెరిగే అవకాశం ఉంది. దీనిపై ఫ్యాన్స్ ఎలా రియాక్ట్ అవుతారు? సినిమా మీద అంచనాలు పెరుగుతాయా? లేక ఈ కాంట్రవర్సీ నెగటివ్‌గా మారుతుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు, హీరోయిన్స్‌పై ఇప్పటికీ ఇమేజ్ ప్రెజర్ ఉందా? బోల్డ్ సీన్స్ విషయంలో డబుల్ స్టాండర్డ్స్ ఉన్నాయా? అనే ఫెమినిస్టు చర్చలు కూడా తెరపైకి వస్తున్నాయి. మొత్తానికి, ఈ ఒక సీన్ చుట్టూ తిరుగుతున్న చర్చ ఇప్పుడు కేవలం ఓ సినిమా విషయాన్ని దాటి, ఇండస్ట్రీలోని పెద్ద ప్రశ్నలను లేవనెత్తుతోంది. చివరికి డైరెక్టర్, హీరోయిన్ కలిసి ఏ నిర్ణయం తీసుకుంటారు? బజ్ కోసం రిస్క్ తీసుకుంటారా? లేక సేఫ్ గేమ్ ఆడతారా? అన్నది చూడాలి.

# చిరంజీవి- మోహన్ బాబు.. టైటిల్స్ విషయంలో అంత జరిగిందా?



టాలీవుడ్ సీనియర్ నటులు చిరంజీవి, మోహన్ బాబు మధ్య ఉన్న అనుబంధం ఎప్పుడూ చర్చనీయాంశమే. స్నేహితులుగా కనిపించినా, పోటీ, అభిప్రాయ భేదాలు వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే వీరిద్దరి మధ్య జరిగిన కొన్ని సంఘటనలు ఇప్పటికీ ఇండస్ట్రీలో ఆసక్తికరంగా చెప్పుకుంటుంటారు. ఇటీవల సీనియర్ రచయిత, దర్శకుడు కానగల జయకుమార్ ఒక ఇంటర్వ్యూలో పాత జ్ఞాపకాన్ని పంచుకున్నారు. ముఖ్యంగా 1981లో విడుదలైన కిరాయి రౌడీలు సినిమా సమయంలో జరిగిన ఓ ఘటనను వివరించారు. ఈ చిత్రానికి క్రాంతి కుమార్ నిర్మాతగా వ్యవహరించగా, ఇందులో చిరంజీవి, మోహన్ బాబు, రాధిక ప్రధాన పాత్రలు పోషించారు. సినిమా చివరి పనులు జరుగుతున్న సమయంలో ఒక ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చిందని జయకుమార్ తెలిపారు. ఒక రోజు నిర్మాత క్రాంతి కుమార్ ఆఫీస్‌కు వెళ్లినప్పుడు, 'ఏంటి ఎన్ని సార్లు కాల్ చేశారు?' అని అన్నారని, అది ఎవరి గురించి అని అడిగితే మోహన్ బాబు గురించి అని చెప్పారట. అసలు విషయం ఏమిటో తెలుసుకోవాలని జయకుమార్ ను మోహన్ బాబు ఇంటికి వెళ్లమని సూచించారట. దీంతో జయకుమార్ మోహన్ బాబు ఇంటికి వెళ్లగా.. ఆయన నేరుగా టైటిల్స్ గురించి మాట్లాడారట. 'చిరంజీవి కంటే నేను సీనియర్.. కాబట్టి నా పేరు ముందుగా వేయాలి' అని మోహన్ బాబు చెప్పారని వెల్లడించారు. దీనిపై జయకుమార్ నిర్మాతతో మాట్లాడతానని చెప్పగా.. 'నువ్వే టైటిల్స్ రాస్తున్నావు కాబట్టి.. నా పేరు ముందే రాయాలి' అని మోహన్ బాబు స్పష్టం చేశారని తెలిపారు. ఈ విషయాన్ని తిరిగి నిర్మాత క్రాంతి కుమార్‌కు చెప్పగా.. అప్పుడు ఆయన కొంచెం అసహనం వ్యక్తం చేశారట. 'మనమే డబ్బులు పెట్టి సినిమా తీస్తుంటే.. వాళ్ళు చెప్పినట్టు టైటిల్స్ మార్చాలా?' అని ప్రశ్నించారట. అయితే ఈ విషయంలో ఎవరినీ నొప్పించకుండా ఎలా పరిష్కరించాలనే దానిపై క్రాంతి కుమార్ చాలా ఆలోచించారని జయకుమార్ తెలిపారు. చివరికి ఒక నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. టైటిల్స్‌లో ముందుగా మోహన్ బాబు పేరు వేయగా.. చివర్లో చిరంజీవి పేరును ప్రత్యేకంగా హైలైట్ చేసేలా ప్రదర్శించారట. ఈ విధంగా ఇద్దరు నటుల గౌరవాన్ని కాపాడేలా టైటిల్స్ డిజైన్ చేసినట్లు వివరించారు. ఆ సంఘటన చూస్తే.. ఆ కాలంలో కూడా స్టార్ హీరోల మధ్య టైటిల్స్ వంటి విషయాలు ఎంత ప్రాధాన్యం కలిగి ఉన్నాయో అర్థమవుతుంది. అదే సమయంలో నిర్మాతలు, టెక్నీషియన్లు ఇలాంటి పరిస్థితులు ఎల హ్యాండిల్ చేసేవారో కూడా తెలుస్తుంది. మొత్తంగా చూస్తే.. చిరంజీవి, మోహన్ బాబు మధ్య ఉన్న అనుబంధం కేవలం స్నేహంతో మాత్రమే కాకుండా.. పోటీ, ప్రొఫెషనల్ ఎక్స్పీరియన్స్, అప్పుడప్పుడు వచ్చిన విభేదాలతో కూడుకుని ఉందని మరోసారి అర్థమవుతోంది.

# ఆ టైటిల్ పెడితే రూ.112 కోట్లు కట్టమన్నారట



హ్యాట్రిక్ వంద కోట్ల సినిమాలతో సెన్సేషన్ క్రియేట్ చేసిన తమిళ యువ కథానాయకుడు ప్రదీప్ రంగనాథన్ నుంచి ఇటీవలే వచ్చిన లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అంచనాలను అందుకోలేకపోయిన సంగతి తెలిసిందే. ప్రదీప్‌కు ఉన్న క్రేజ్ వల్ల ఈ చిత్రానికి ఒక మోస్తరుగా ఓపెనింగ్స్ వచ్చాయి కానీ.. వీకెండ్ తర్వాత సినిమా నిలబడలేకపోయింది. ప్రస్తుతం తమిళంలో వసూళ్లు ఒక మాదిరిగా ఉండగా.. తెలుగులో మాత్రం సినిమా పరిస్థితి ఆశాజనకంగా లేదు. ఐతే తమిళంలో సినిమాను పుష్ చేసేందుకు దర్శకుడు విఘ్నేష్ శివన్ గట్టి ప్రయత్నమే చేస్తున్నాడు. ప్రమోషన్లలో భాగంగా ఇంటర్వ్యూలు ఇస్తున్నాడు. ఒక ఇంటర్వ్యూలో అతను సినిమాకు సంబంధించి షాకింగ్ విషయాలు కొన్ని వెల్లడించాడు. ఈ సినిమాను షార్ట్‌గా ఎల్ఐకే అని టైటిల్ పెట్టాడు విఘ్నేష్. ఐతే ముందు ఈ చిత్రానికి ఎల్ఐసీ అని పేరు పెడదామని అనుకున్నాడట. కానీ ఎల్ఐసీ సంస్థను ఇందుకోసం సంప్రదిస్తే.. రూ.112 కోట్లు కట్టమని అడిగిందట. అన్ని డబ్బులు ఉంటే ఒక భారీ సినిమానే తీసుకోవచ్చనే ఉద్దేశంతో వెనక్కి తగ్గి.. కంపెనీ స్పెలింగ్ మార్చుకుని ఎల్ఐకే అనే టైటిల్ పెట్టుకున్నట్లు విఘ్నేష్ శివన్ వెల్లడించాడు. ఇక లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ చిత్రాన్ని ముందు కమల్ హాసన్ సంస్థ రాజ్ కమల్ ఇంటర్నేషనల్‌లో చేయాల్సిందని.. బడ్జెట్ కూడా రూ.210 కోట్లతో ప్లాన్ చేశామని.. కానీ ఆ సంస్థ వెనక్కి తగ్గడంతో వేరే ప్రొడక్షన్ హౌస్ ముందుకు వచ్చిందని.. చివరికి ఆ సంస్థ కూడా వెనక్కి వెళ్లిపోవడంతో బడ్జెట్‌ను తగ్గించుకోవాల్సి వచ్చిందని విఘ్నేష్ వెల్లడించాడు.

చివరిగా లలిత్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించడానికి ముందుకు వచ్చాడని.. మధ్యలో అతను కూడా ఫైనాన్స్ తేవడంలో ఇబ్బందులు ఎదుర్కోవడంతో తన భార్య నయనతార రంగంలోకి దిగిందని.. అంతిమంగా సినిమా బడ్జెట్ రూ.100 కోట్ల లోపుకే తగ్గించామని విఘ్నేష్ వెల్లడించాడు. మూకుత్తి అమ్మన్-2 సినిమాకు గాను తనకు వచ్చిన అడ్వాన్సును నయన్ ఈ సినిమా ప్రొడక్షన్ కోసం ఇచ్చిందని.. రాజీ లేకుండా సినిమాను పూర్తి చేయమని చెప్పడంతో అనుకున్నట్లుగా సినిమా తీయగలిగామని విఘ్నేష్ తెలిపాడు.

# రూ. 3000 కోట్లతో ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర



భారతీయ చలనచిత్ర పరిశ్రమ బాక్సాఫీస్ చరిత్రలో అద్భుతమైన మైలురాయి నమోదైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ధురంధర్ (రెండు భాగాలు కలిపి) ఫ్రాంచైజీ సరికొత్త రికార్డును సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా 3,000 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించిన మొట్టమొదటి భారతీయ ఫిల్మ్ ఫ్రాంచైజీగా ధురంధర్ అవతరించింది. ఈ ఘనతతో భారతీయ సినిమా స్థాయిని అంతర్జాతీయ వేదికపై మరో మెట్టు ఎక్కించడమే కాక ఇండియన్ సినిమా మార్కెట్ పరిధిని ప్రపంచ స్థాయికి విస్తరించింది. ఇప్పటి వరకు ఇండియన్ బాక్సాఫీస్ వద్ద దంగల్, బాహుబలి, పుష్ప వంటి చిత్రాలు సృష్టించిన రికార్డులే అత్యున్నతమైనవిగా భావించేవారు. కానీ ధురంధర్ ప్రభంజనం ముందు ఆ రికార్డులన్నీ కనుమరుగయ్యాయి. రాజమౌళి బాహుబలి ఫ్రాంచైజీ సాధించిన వసూళ్లను, సుకుమార్ పుష్ప ఫ్రాంచైజీ, అమీర్ ఖాన్ దంగల్ చైనాలో సృష్టించిన సంచలనాన్ని ఈ చిత్రం అధిగమించింది. ఒకే సిరీస్ నుండి వచ్చిన చిత్రాలు ఇంతటి భారీ మొత్తాన్ని రాబట్టడం భారతీయ సినీ చరిత్రలో ఇదే తొలిసారి.ధురంధర్ ఈ స్థాయి విజయాన్ని అందుకోవడానికి కేవలం స్వదేశీ మార్కెట్ మాత్రమే కాకుండా అంతర్జాతీయ మార్కెట్ కూడా ప్రధాన కారణమైంది. ఉత్తర అమెరికా, యూరప్‌తో పాటు పలు దేశాలతో పాటు ఆసియా మార్కెట్లలో ఈ చిత్రం కనీవినీ ఎరుగని రీతిలో వసూళ్లను రాబట్టింది. భారతీయ యాక్షన్ సినిమాలకు గ్లోబల్ ఆడియన్స్‌లో ఉన్న క్రేజ్‌ను ఈ ఫ్రాంచైజీ విజయవంతంగా వాడుకుంది. హాలీవుడ్ యాక్షన్ సినిమాలకు ధీటుగా రూపొందిన విజువల్స్, కథనం ప్రేక్షకులను థియేటర్లకు పరుగులు తీయించాయి. భారీ బడ్జెట్, పక్కా ప్లానింగ్, క్వాలిటీ కంటెంట్ ఉంటే భారతీయ మార్కెట్ స్థాయి 3000 కోట్లు కూడా దాటగలదని ఈ చిత్రం నిరూపించింది. ఇది రాబోయే కాలంలో మరిన్ని భారీ ప్రాజెక్టులకు స్ఫూర్తిగా నిలవనుంది. ఈ విజయంలో యువ హీరోల పాత్ర విస్మరించలేనిది. రణవీర్ సింగ్ వంటి నటుల అంకితభావం, ఆదిత్య ధర్ దర్శకత్వ ప్రతిభ తోడవ్వడంతో ఇలాంటి అద్భుతం సాధ్యమైంది.

ఖాన్ త్రయం దశాబ్దాల పాటు ఏలిన బాక్సాఫీస్ రికార్డులను యువతరం తమదైన శైలిలో తిరగరాస్తోంది. సాంకేతిక నిపుణుల కృషి, అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్ ప్రేక్షకులను మెప్పించే కథాంశం వెరసి ధురంధర్‌ను ఓ బ్రాండ్‌గా మార్చాయి. ప్రపంచ సినిమా యవనికపై భారతీయ చిత్రాలు కూడా హాలీవుడ్ స్థాయి వసూళ్లను సాధించగలవని ధురంధర్ ఫ్రాంచైజీ నిరూపించింది. ఈ రికార్డు భవిష్యత్తులో మన దర్శకులకు, నిర్మాతలకు మరింత బాధ్యతను, ఉత్సాహాన్ని ఇస్తుందనడంలో సందేహం లేదు. ధురంధర్ సృష్టించిన ఈ బాక్సాఫీస్ హిస్టరీ మున్ముందు మరిన్ని చిత్రాలకు దిక్సూచిలా మారనుంది.

# ప్రత్యేక హెడేక్ క్లినిక్ ప్రారంభించిన విశాఖ కేర్ హాస్పిటల్స్

## - తలనొప్పి ఎప్పుడూ సాధారణం కాదు : కేర్ వైద్యుల హెచ్చరిక

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** రోజువారీ జీవితంలో "ఇదో తలనొప్పి" అని చెప్పుకునేంతగా సాధారణంగా కనిపిం చే ఈ సమస్య, వాస్తవానికి తీవ్రమైన ఆరోగ్య సమస్యగా మారు తోంది. ముఖ్యంగా ఉద్యోగ వయస్సులో ఉన్నవారిలో జీవనశైలి మార్పులు, ఒత్తిడి పెరుగుదలతో తలనొప్పి కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, కేర్ హాస్పిటల్స్ విశాఖపట్నంలో ప్రత్యేక హెడేక్ క్లినిక్ ప్రారంభించినట్లు ప్రకటించింది. తరచుగా లేదా దీర్ఘకాలంగా తలనొప్పితో బాధ పడుతున్న వారికి ముందస్తు నిర్ధారణ, శాస్త్రీయ చికిత్స అందించడం ఈ క్లినిక్ లక్ష్యం. న్యూరోసైన్సెస్ మరియు ఇంటర్వె న్షనల్ రేడియాలజీ విభాగాల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. తలనొప్పి చికిత్సలో తాజా మార్పులు, ముందస్తు పరీక్షల ప్రాముఖ్యతపై నిపుణులు వివరించారు. డాక్టర్ జి కిషోర్ బాబు, ఐతీ. ఎంజివి ఆదిత్య, డాక్టర్ అవినాష్ జడ, డాక్టర్ ఎన్.వి.ఎస్ మోహన్, డాక్టర్సందీప్ తలారి, డాక్టర్ విజయ్ కుమార్ తెరపల్లి & డాక్టర్ రాజేష్ పూసర్ల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తలనొప్పి సాధారణ సమస్యగా భావించినప్పటికీ, ఇది చాలా సందర్భాల్లో గుర్తించబడని లేదా సరైన చికిత్స పొందని సమస్యగా మిగిలిపోతుంది. వైద్య నిపుణుల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ప్రతి 7 మందిలో ఒకరికి మైగ్రేన్ ఉంటుంది. భారత్‌లో సుమారు 15 కోట్ల మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని అంచనా. అయినప్పటికీ, దాదాపు సగం కేసులు గుర్తించబడకుండానే లేదా స్వయంగా మందులు వాడుతూ కొనసాగుతున్నాయి. అయితే



ఎక్కువమంది ఏమి చేస్తున్నారు? తలనొప్పి వస్తే ఒక టాబ్లెట్ వేసుకుని ఉపశమనం పొందాలని చూస్తున్నారు. కొంతసేపు తగ్గినట్లు అనిపించినా, మళ్లీ మరింత తీవ్రంగా రావడం చాలా సాధారణం. ఈ విధంగా స్వయంగా మందులు వాడటం సమస్యను మరింత క్లిష్టం చేసే ప్రమాదం ఉంది. వేగం, ఒత్తిడి పెరిగిన ప్రస్తుత జీవనశైలిలో తలనొప్పి ఒక సాధారణ సమస్యగా మారిపోయింది. ప్రత్యేకంగా 25 నుంచి 45 ఏళ్ల మధ్య వయస్సు గల ఉద్యోగస్తుల్లో ఇది ఎక్కువగా కనిపిస్తోంది. తలనొప్పిని ఖచ్చితంగా ఒకే కారణంతో నిర్వచించడం కష్టం. ఇది రోజువారీ ఒత్తిడి వల్ల రావచ్చు, లేదా కొన్ని సందర్భాల్లో మెదడుకు సంబంధించిన తీవ్రమైన సమస్యలకు సంకేతం కావచ్చు. అందుకే "తలనొప్పే కదా" అని నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరం. మెడపై భాగం నుంచి లేదా తల చుట్టూ ఉన్న కణజాలం నుంచి ఈ నొప్పి ప్రారంభమవుతుంది. మెదడుకు నొప్పిని గుర్తించే నాడులు లేకపోవడం వల్ల, దాని చుట్టూ ఉన్న కణజాలంలో మార్పులు వచ్చినప్పుడు తలనొప్పి రూపంలో వ్యక్తమవుతుంది. కొన్నిసార్లు ఇది తక్కువ తీవ్రతతో ఉండొచ్చు, మరికొన్నిసార్లు భరించలేనంత తీవ్రంగా మారొచ్చు. కొన్ని గంటల పాటు మాత్రమే ఉండే తలనొప్పి, కొన్ని రోజులు విడవని సమస్యగా కూడా మారవచ్చు.

ఇంటర్నేషనల్ హెడ్డెక్ సొసైటీ ప్రకారం తలనొప్పులు ప్రధానంగా మూడు రకాలుగా ఉంటాయి. ప్రైమరీ హెడ్డెక్స్, సెకండరీ హెడ్డెక్స్, క్రేనియల్ న్యూరాల్జియాస్/ఫేషియల్ పెయిన్. ఒక వ్యక్తికి ఒకేసారి ఒకటి కంటే ఎక్కువ రకాల తలనొప్పి ఉండే అవకాశమూ ఉంది. అందుకే ప్రతి రోగి పరిస్థితిని వేర్వేరుగా అంచనా వేసి చికిత్స చేయాల్సి ఉంటుంది. ఈ కొత్త హెడేక్ క్లినిక్‌లో న్యూరాలజీ, న్యూరోసర్జరీ, ఇంటర్వెన్షనల్ రేడియాలజీ విభాగాలు కలిసి పని చేస్తాయి. తలనొప్పి లక్షణాలు, కారణాలు గుర్తించేందుకు ప్రత్యేక పరీక్షలు, ట్రిగ్గర్స్ గుర్తించడం, వ్యక్తిగత చికిత్స ప్రణాళికలు రూపొందించడం జరుగుతుంది. కేవలం నొప్పి తగ్గించడం కాకుండా, దీర్ఘకాల పరిష్కారం లక్ష్యంగా చికిత్స అందించబడుతుంది. అవసరమైన సందర్భాల్లో మినిమల్ ఇన్వేసివ్, ఇమేజ్ గైడెడ్ విధానాలతో చికిత్స అందించి, మందులపై ఆధారాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తారు. ఈ సందర్భంగా సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ ఎం.జి.వి ఆదిత్య మాట్లాడుతూ, "తలనొప్పిని చాలామంది చిన్న సమస్యగా తీసుకుంటారు. కానీ ప్రతి తలనొప్పి సాధారణం కాదు. తరచూ వచ్చే లేదా తీవ్రమైన తలనొప్పి జీవన నాణ్యతను దెబ్బతీస్తుంది. కొన్ని సందర్భాల్లో ఇది ఇతర న్యూరాలజీ సమస్యలకు సంకేతం కావచ్చు. ఈ క్లినిక్ ద్వారా తాత్కాలిక ఉపశమనానికి కాకుండా, ఖచ్చితమైన నిర్ధారణతో సరైన చికిత్స అందించడమే మా లక్ష్యం," అన్నారు. వాంతులు, చూపు మసకబారడం, ఇతర న్యూరాలజీ లక్షణాలతో కూడిన తలనొప్పిని ఎప్పటికీ నిర్లక్ష్యం చేయకూడదని వైద్యులు సూచించారు. స్వయంగా మందులు వాడకుండా, సమయానికి వైద్యులను సంప్రదించాలని హెచ్చరించారు. ఇంటర్వెన్షనల్ రేడియాలజీలో వచ్చిన అభివృద్ధులతో, కొన్ని తలనొప్పి సమస్యలకు ఇప్పుడు మినిమల్ ఇన్వేసివ్ చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారా త్వరగా కోలుకునే అవకాశం ఉండడంతో పాటు, మంచి ఫలితాలు లభిస్తున్నాయి. ఈ సందర్భంగా విశాఖపట్నంలోని కేర్ హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుకేష్ రెడ్డి.జి మాట్లాడుతూ, "ప్రత్యేక వైద్య సేవలను బలోపేతం చేయడం మా లక్ష్యం. నిపుణుల అనుభవం, ఆధునిక సాంకేతికతను ఒకే వేదికపైకి తీసుకువచ్చి విశాఖపట్నంలో న్యూరాలజీ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నాం. ఇది రోగి కేంద్రిత సేవల దిశగా మా కట్టుబాటును ప్రతిబింబిస్తుంది," అన్నారు. ఈ క్లినిక్ ప్రారంభంతో కేర్ హాస్పిటల్స్ ఆధునిక వైద్య సేవలను విస్తరించడమే కాకుండా, ప్రజల్లో అవగాహన పెంపుపై కూడా దృష్టి పెడుతోంది. తాత్కాలిక ఉపశమనానికి కాకుండా, ముందస్తు నిర్ధారణ మరియు శాస్త్రీయ చికిత్స ద్వారా దీర్ఘకాల ఆరోగ్యాన్ని సాధించాలని ప్రజలకు సూచిస్తోంది.

# డా.బి.ఆర్.అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు ఆచరించాలి : అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్









**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏ ఒక్క సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, సమాజంలో అసమానతలు తొలగించడానికి ఎంతగానో కృషి చేసినా మహోన్నత వ్యక్తిని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం యలమంచిలి మండలం కొక్కిరాపల్లిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం (బాలికల) పాఠశాలనందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవ కార్యక్రమాలు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్రలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ సమాజానికి మార్గదర్శకులైన భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలను, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఒక మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి, సామాజిక శాస్త్రవేత్త అని పేర్కొన్నారు. ఆయన చూపిన ప్రతిభ, నిబద్ధత నేటి యువతకు ఆదర్శప్రాయమని తెలిపారు. విద్య ద్వారానే అసమానతలు తొలగిపోతాయని నమ్మి, ఉన్నతమైన చదువులు చదువుకుని, అనేక కష్టాలు అనుభవించి మనకు రాజ్యాంగం రాయడానికి ఆయన చాలా రాజ్యాంగాలను ఉపాసన పట్టారన్నారు. మన భారతదేశంలో విభిన్న కులాలు, మతాలు, సంస్కృతులు ఉన్నాయని, వీటినన్నిటిని మేళవించి ఒక చక్కటి రాజ్యాంగం రాయడం వల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా నేడు మనం జీవించగలుగుతున్నామని కలెక్టర్ తెలిపారు. తాను కూడా కష్టపడి చదువుకొని కలెక్టర్‌ని కాగలిగానని, అదే విధంగా విద్యార్థులందరూ కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవితంలో ఎన్ని ఇబ్బందులు పడ్డారని, ఎన్నో కష్టాలు పడి చదువుకున్నారని, ఆయన పడినటువంటి బాధలు, కష్టాలు ఈ సమాజంలో ఎవరూ పడకూడదనీ భావించి ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని ఈ దేశానికి అందించినటువంటి మహానుభావుడన్నారు. మనందరం మన హక్కులు, విధులు సక్రమంగా ఏ ఇబ్బందులు లేకుండా చేయగలుగుతున్నామంటే దానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కారణమని వారి ఆశయాలని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా మరొకరికి చేయి అందించి ముందుకు తీసుకెళ్లాల్సినటువంటి అవసరం ఉందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను స్మరించుకోవడం అంటే మనల్ని మనం గౌరవించుకోవడమన్నారు. యలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాదనీ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు అంబేద్కర్ వారసులుగానే మనమందరం కూడా గుర్తు పెట్టుకోవాలన్నారు. సమాజానికి, దేశానికి చేసినటువంటి మంచి వల్ల, ఈ దేశం ఎంత ముందుకు వెళ్ళిందో ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని, కష్టపడి చదువుకొని ఒక ఉన్నత స్థాయికి చేరుకుని వివిధ మతాలు, వివిధ సంస్కృతులు, వివిధ





కులాలు, వివిధ జాతులు ఉన్నటువంటి భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించిన మహానుభావుడిని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళుతూ, కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు విద్యార్థులు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు చేయూత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థ (ఎస్సీ కార్పొరేషన్) ద్వారా ఎస్సీ సామాజిక వర్గాల ఆర్థిక అభ్యున్నతి కోసం జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నప్రాహిూజీహ్ పథకం కింద, స్వయం సహాయక సంఘాల మహిళలకు వారి జీవనోపాధిని మెరుగుపరుచుకోవడానికి మరియు వ్యవసాయం, సేవా రంగం, సూక్ష్మ మరియు చిన్న తరహా వ్యాపారాల కోసం ఒక్కొక్కరికి రూ. 50,000 రాయితీతో పాటు, యూనిట్ విలువ కనీసం రూ.1 లక్ష నుండి గరిష్టంగా రూ.3 లక్షల వరకు 83 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 1.00 కోటి నిధులను మంజూరు చేసి లబ్ధిదారులకు అందించారు. యువతకు నైపుణ్య శిక్షణ - భారీ వాహన డ్రైవింగ్ నిరుద్యోగ ఎస్సీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఎస్సీ కార్పొరేషన్ మరియు ఏపీఎస్ఆర్టీసీ సహకారంతో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల నిర్వహణలో భాగంగా జిల్లాకు చెందిన 11 మంది అభ్యర్థులకు ఏపీఎస్ఆర్టీసీ ద్వారా 40 రోజుల పాటు భారీ మోటార్ వాహన డ్రైవింగ్‌లో శిక్షణ ఇప్పించి శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు మంజూరు చేశారు. చివరగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకోగా, ప్రజాప్రతినిధులు అధికారులు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న విందు చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళ్ళి రంగనాయకులు, సోషల్ వెల్ఫేర్ డిడి రామానందం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్య పద్మ, ఏపీఎస్ఆర్టీసీ డిపిటిఓ ప్రవీణ్, డిసిఓ గ్రేసీ, దళిత నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముదివర్తిలో ఇండ్ల నివేశన పట్టాలను ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల చేతులు మీద పంపిణీ

**- 22 నెలలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి నిధులు 2 కోట్లు 29 లక్షలు**

**- ముదివర్తిలో జై బీమ్ నామకరణం - ఘనంగా అంబేద్కర్ జయంతి**

**విడవలూరు, (రాజధాని వార్తలు):** ఎన్నో ఏళ్ల నుండి ఇంటి నివాస పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్న బాధితులకు అంబేద్కర్ జయంతిని పునస్కరించుకొని ముదివర్తిలో పట్టాలు పంపిణి కార్యక్రమం ను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ రవిచంద్ర చేతులు మీదుగా జరిగింది. అంబేద్కర్ 135వ జయంతిని సందర్భంగా అంబేద్కర్ విగ్రహం కు నేతలు పూలు మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎంపీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తి ఆందరికీ మేలు జరిగింది అని అన్నారు. కూటమి ప్రభుత్వం 22 పాలనలో ముదివరితి అభివృద్ధికి 2 కోట్లు 29 లక్షలు రూపాయలు ఖర్చు చేసిందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు. పట్టాలు పంపిణీ చెయ్యడం కల నెరవేరిందని ఎమ్మెల్సీ రవిచంద్ర అన్నారు. ఈ



కార్యక్ర మంలో తహసీల్దార్ చంద్ర శేఖర్, టీడీపి మండలం అధ్యక్షులు ఏటూరు హరి రెడ్డి. రాష్ట్ర టీడీపి నేత చెముకులు చైతన్య, సత్యం రెడ్డి, వివిధ శాఖ అధికారులు, స్థానిక టీడీపి కూటమి నేతలు తదితరులు ఉన్నారు.

# స్వీయ గణన విధానంపై అన్ని వర్గాల వారికి అవగాహన కల్పించాలి : అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** జనగణన- 2027 ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వీయ గణన విధానంపై అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల వారికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ తొలిసారిగా ప్రజలే స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే ఈ వినూత్న అవకాశాన్ని ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 30.2026 వరకు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల పౌరులు నిర్ణీత గడువులోగా https://se.census.gov.in అనే పోర్టల్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం తరపున 15 రోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ఈ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, కార్మికులను భాగస్వాములను చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు సచివాలయ సిబ్బంది రోజుకు కనీసం 10 నుంచి 20 మంది ఈ స్వీయ గణనలో చేదోడువాదోడుగా నిలవాలని ఆమె సూచించారు. అలాగే సమాజంలోని ప్రముఖ వ్యక్తులు, ప్రజా ప్రతినిధులు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకుని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అయితే, ఈ స్వీయ గణన ప్రక్రియ పూర్తిగా స్వచ్ఛందమని, ఎవరిపైనా ఎటువంటి ఒత్తిడి లేదా బలవంతం చేయరా దని అలానే ఈ స్వీయ గణనలో పొందుపరచిన సమాచారం పూర్తి సురక్షితమని కూడా ఆమె స్పష్టం చేశారు. దేశ భవిష్యత్తు ప్రణాళికలకు ఆధారమైన ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ జాతీయ స్వీయగణన విధానం కార్యక్రమంపై జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల వారికీ అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ విజ్ఞప్తి చేశారు.

# అత్యున్నత రాజ్యాంగం అంబేద్కర్ ఘనతే : రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్

## - కలెక్టరేట్లో ఘనంగా బాబాసాహెబ్ జయంతోత్సవం






**విజయనగరం, (రాజధాని వార్తలు):** ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించిన ఘనత బాబాసాహెబ్ అంబేద్కర్‌కే దక్కుతుందని, రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారతా సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ కొనియాడారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం జరిగిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ ప్రసంగిస్తూ, అంబేద్కర్ కారణంగానే ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన దేశంగా మన భారతదేశం రూపొందిందని పేర్కొన్నారు. పౌరులకు పూర్తిస్థాయిలో హక్కులు కల్పించడంలో మన దేశం అగ్రగామిగా ఉందని, తాను అనేక దేశాల్లో విద్యాభ్యాసం చేసినప్పటికీ, మన దేశంలో ఉన్నంత స్వేచ్ఛ మరెక్కడా చూడలేదని ఆయన చెప్పారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పౌరుల మధ్య ఎటువంటి వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా ఆర్టికల్ 16 నుండి 19 వరకు స్పష్టమైన విధివిధానాలను రూపొందించిందని, ఇది నేటికీ ప్రభుత్వ పాలన, న్యాయవ్యవస్థ మరియు చట్టసభల్లో పటిష్టంగా అమలు అవుతోందని వివరించారు. ముఖ్యంగా ఆర్టికల్ 16 ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల్లో అందరికీ సమాన అవకాశాలు లభిస్తున్నాయని, తరతరాలుగా చదువుకు దూరమైన వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం రిజర్వేషన్లు కల్పించి అంబేద్కర్ గారు చేసిన కృషి అనన్య సామాన్యమని ఆయన గుర్తు చేశారు. పౌరులందరూ ఉన్నత స్థానాల్లో ఉండాలన్నది అంబేద్కర్ గారి ఆశయమని చెప్పారు. తాను పడిన కష్టాలను దేశంలోని భావితరాలు అనుభవించకూడదన్న గొప్ప లక్ష్యంతో, సమసమాజ స్థాపనకు కృషి చేశారని, అణగారిన వర్గాలకు రిజర్వేషన్లను కల్పించారని చెప్పారు. అంబేద్కర్ ఆశయాలను సాధించాలన్న లక్ష్యంతోనే తెలుగుదేశం పార్టీని ఎన్‌టిఆర్ స్థాపించారని అన్నారు. పి4 కార్యక్రమం ద్వారా పేదరిక నిర్మూలనకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని మంత్రి శ్రీనివాస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సేతు మాధవన్, డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి వెంకటేశ్వర్రావు, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ కన్వీనర్ మాణిక్యమ్మ పాల్గొనగా, సాంఘిక సంక్షేమశాఖ డిడి ఎం.అన్నపూర్ణ, డివిఎంసి సభ్యులు పి.చిట్టిబాబు, సున్నపు రామస్వామి మాట్లాడారు. వీరితోపాటు వివిధ సంఘాల నాయకులు గంటాన అప్పారావు, వై.సూర్యచంద్రరావు, మజ్జి అప్పారావు, కొయ్యాన శ్రీవాణి, బి.శంకర్రావు తదితర నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

**ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా మహిళలకు ఆర్థిక చేయూత :**

అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా పలువురు మహిళా లబ్ధిదారులకు ఉపకరణాలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతులమీదుగా కలెక్టరేట్‌లో పంపిణీ చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను పి ఎం ఏ జె ఏ వై ఉన్నతి పథకం ద్వారా జిల్లాలో 108 మంది ఎస్.సి. మహిళా లబ్ధిదారులకు రూ.155.00 లక్షల విలువ గల యూనిట్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఇందులో ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా ఒక్కొక్క లబ్ధిదారునికి రూ.50,000/-ల చొప్పున మొత్తం రూ.54.00 లక్షల సబ్సిడీని కేటాయించారు. మిగిలిన మొత్తంలో డి.ఆర్.డి.ఎ (వెలుగు) ద్వారా ఉన్నతి రుణం కింద రూ.91.40 లక్షలు, లబ్ధిదారుని వాటాగా రూ.9.60 లక్షలు మంజూరు చేశారు. అదేవిధంగా జిల్లాలో మరో 26 మంది మహిళా లబ్ధిదారులకు రూ.30.50 లక్షల విలువైన యూనిట్లను అందజేశారు. దీనికోసం ఎస్.సి. కార్పొరేషన్ నుండి రూ.13.00 లక్షల సబ్సిడీని, డి.ఆర్.డి.ఎ ద్వారా రూ.14.45 లక్షల ఉన్నతి రుణాన్ని మరియు లబ్ధిదారుల వాటాగా రూ.3.05 లక్షలను సమకూర్చారు.

# బూర్గంపహాడ్ మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి పండుగ

**బూర్గంపాడు, (రాజధాని వార్తలు):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో పరమ పూజ్య, బోధిసత్వ, బాబా సాహెబ్ డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ 135వ జయంతి పండుగను మహనీయుల జయంతి నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు యువతి యువకులు, మహిళలు, కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా సాహెబ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంద నాగరాజు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్య ద్వారానే అసమానతలు తొలగిపోయి ఆత్మగౌరవంతో జీవించే వెసులుబాటు ఉంటుందని బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం ఆధారంగా ఇది రుజువు అయిందని వారి పోరాటాన్ని త్యాగాన్ని గుర్తుచేసుకొని హిత బోధ చేశారు. మండల తహసిల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు అని అందరి హక్కుల కోసం పోరాడిన మహా త్యాగి అని కొనియాడారు. ముఖ్యంగా మహిళల హక్కుల కోసం వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ఫణంగా పెట్టి పోరాడారు దాని ఫలితంగానే ఈనాడు స్వేచ్ఛ సమానత్వం పొందుతున్నామని తెలియజేశారు. మండల ఎస్సై మేడ ప్రసాద్ ఎంపీడీవో జమల రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థకు అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించారని లింగ వర్ణ వర్గ బేధాలు లేకుండా ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాదులు వేశారని వారి దీర్ఘ దృష్టిని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు అధికారులు ఎంఈఓ ఎంపిఓ ఏఎస్ఐ దేవ్ సింగ్, ప్రజా ప్రతినిధులు మరియు నిర్వాహక కమిటీ సభ్యులు భూపల్లి నరసింహారావు, కే.వి రమణ, దేపంగి రమణయ్య, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, ఇరుగు ఈశ్వరరావు, భజన సతీష్, ఇసంపల్లి సురేష్, పుట్టి ప్రసాద్, సెనగ కిరణ్, కేసుపాక ప్రవళిక, తోకల శ్రీనివాసరావు, బర్ల నాగమణి, గుద్దేటి ప్రవీణ్ కుమార్, బర్ల నరసింహారావు వాలదాసు సాలయ్య, కోట రమేష్, భజన ప్రసాద్, బబ్బు రాయుడు, గంగపురి చంద్రశేఖర్, మంద ప్రసాద్, కేసుపాక సీతారాంబాబు, నందిపాటి పండు, బర్ల ముత్యం, బర్ల నాగేశ్వరరావు, కుమ్మరిపల్లి నాగరాజు, గంజి బలరాం, పెరుమాళ్ళ రాంబాబు రేవంత్ సాయి, కువ్వారపు కోటి, పాషా, గుడ్ల వెంకీ, తోకల పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితం ఆదర్శప్రాయం : జడ్పిటిసి గార తవుడు



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందని జడ్పిటిసి గార తవుడు, వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు అన్నారు. అంబేద్కర్ 135 జయంతి వేడుకలు స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల సురేష్, కరణం ఆదినారాయణ, జడ్పిటిసి గార తౌడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు ,వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బెల్లాన త్రినాధ రావు, పల్లి సంజీవరావు, గేదెల ఈశ్వరరావు, కర్రి రామునాయుడు, ఆల్తి రామునాయుడు, నరవ శంకర్, ఇనుముల రాజు, ఉజ్జూరు శ్రీను, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి




**మక్కువ, (రాజధాని వార్తలు):** భారతదేశానికి అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివని మండల వైసీపీ అధ్యక్షులు మావుడి. రంగు నాయుడు అన్నారు. స్థానిక హరిజన వీధి సమీపంలో భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి మంగళవారం నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎనలేని సేవలను చేశారని గుర్తు చేసుకుంటూ కొనియాడారు. బిఆర్ అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు భారతదేశానికి ఒక శక్తి అని అన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవ చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలను ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. బాధ్యతగల పౌరులందరూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడేలా మంచి పనులు చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమములో వైసీపీ కార్యకర్తలు పెనుమత్స. వెంకట సుబ్బరాజు, కొత్తూరు. శంకర్రావు,పొన్నాడ. కృష్ణ, చోడవరపు. లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ వెలగాడ. వెంకటలక్ష్మి, ఎంపీటీసీ ఎన్.అర్జునమ్మ, గుణనా. రవికుమార్ హరిజన సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# భారతరత్న జ్ఞాన సంపన్న డాక్టర్ అంబేద్కర్



**విజయనగరం, (రాజధాని వార్తలు):** అణగారిన వర్గాల ఆశాజ్యోతి, నవ భారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమానత్వానికి నిలువుటద్దంగా నిలిచారని, జ్ఞాన సూర్యునిగా, కులం లేని సమాజం కోసం, సమానత్వం కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి బాబాసాహెబ్ అని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ ఆధ్వర్యంలో గీతాంజలి పాఠశాలల్లో నిర్వహించిన అంబేద్కర్ జయంతిలో పాల్గొని మాట్లాడుతూ చదువుకో, సంఘటించు, పోరాడు అని భారతీయ యువతలో స్ఫూర్తిని నింపిన భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి శతకోటి వందనాలు అర్పిస్తున్నానని అన్నారు. భారతరత్నగా జ్ఞాన సంపన్నగా భారతీయుల గుండెల్లో శాశ్వతంగా నిలిచిన డాక్టర్ అంబేద్కర్ సమానత్వమే మతం అని మానవత్వమే మార్గమని బోధించారని, జ్ఞానం అనేది ఒక ఆయుధం.. దాన్ని ధరించిన వారే నిజమైన విజేతలు అని పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సేవా సంఘం, కంటోన్మెంట్ అధ్యక్ష కార్యదర్శులు తవ్వ మోహనరావు, బోండా రమేష్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ విజయనగరం జిల్లా శాఖ మహిళా విభాగం అధ్యక్షురాలు గిరిజా ప్రసన్న, ప్రముఖ న్యాయవాది దాసరి పద్మ, ముళ్ళపూడి సుభద్రాదేవి, పాఠశాల కరస్పాండెంట్ ఏ శ్రీనివాసరావు, పులిపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ విద్యతోనే కుల, మత బేధాలు రూపుమాపడమే కాకుండా సమాజంలో మేధావులుగా సంపన్నులుగా మారవచ్చు అన్నారు. అందువల్ల ప్రతీ ఒక్కరు అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని, అంబేద్కర్ ఆశయాలు సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అంబేద్కర్ భవన్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన రవి, సురేష్‌లను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య, చెంచయ్య, విజయ్ కుమార్, సుబ్రహ్మణ్యం, మురళి, ఎల్లయ్య, అంకన్న, గున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మండడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎలక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్కు 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699



# జీవీఎంసీలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు: జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** భారత రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ భారతదేశానికి చేసిన అమూల్యమైన సేవలు చిరస్మరణీయమని, దేశానికి ప్రజాస్వామ్య పునాది వేసిన మహోన్నత వ్యక్తి అని, ఆయన రూపొందించిన భారత రాజ్యాంగం అందరికీ మార్గదర్శకంగా నిలిచిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు పీఎం సత్యవేణి, డివి. రమణమూర్తి, ఎస్ఎస్ వర్మ, పి. నల్లన్నయ్య, జోనల్ కమిషనర్ బి.రాము, అధికారులు, ఉద్యోగులు, సంఘ నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన అమూల్య సేవలు చిరస్మరణీయమని, భారత రాజ్యాంగ రూపకర్తగా డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి ప్రజాస్వామ్య పునాది వేసిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ద్వారా సాధికారత వంటి ఆయన ఆశయాలు నేటికీ ప్రజా పరిపాలనకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, ఆయన రూపొం



దించిన భారత రాజ్యాంగం అందరికీ మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. విద్యను అభ్యసించండి, హక్కుల కోసం చైతన్యాన్ని పెంపొందించుకోండి, సంఘటిత శక్తిగా ముందుకు సాగండి అనే సూక్తులు అందరికీ స్ఫూర్తినిస్తున్నాయన్నారు .అలాగే ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరు తమ విధుల్లో ఆచరించి సమానత్వం, సమగ్ర అభివృద్ధి సాధనకు కృషి చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. అనంతరం జీవీఎంసీ అధికారులు మాట్లాడుతూ రాజ్యాంగంలో ప్రతిపాదించిన విలువలను పాటిస్తూ సమగ్ర నగర అభివృద్ధి దిశగా కృషి చేస్తామని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ప్రభాకర్ రెడ్డిని కలిసిన మాజీ గ్రంధాలయం చైర్మెన్ మందిపాటి ప్రవీణ్



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభా కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నార్తురాజు పాలెం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామంలోని పలు అభివృద్ధి పనుల గురించి భేటీ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మెన్ మందిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, గ్రామపాటి అధ్యక్షులు మందిపాటి రమణారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మయూరి సిద్దార్థ, ఇరువురు యోగానంద రెడ్డి, గోళ్ళ బాబి, సుమన్ యాదవ్, తుమ్మలపెంట అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీలో జాతీయ అగ్నిమాపక దినోత్సవం నిర్వహణ – పోస్టర్, కరపత్రం ఆవిష్కరణ

**- అగ్నిప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన అత్యవసరం**

**- సేఫ్ స్కూల్, సేఫ్ హాస్పిటల్ & ఫైర్ సేఫ్టీ సొసైటీ లక్ష్యంగా కార్యక్రమాలు : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జీవీఎంసీ పరిధిలో అగ్నిప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన అత్యవసరమని, సేఫ్ స్కూల్, సేఫ్ హాస్పిటల్ & ఫైర్ సేఫ్టీ సొసైటీ" లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టామని, సంబంధిత పోస్టర్లను, కరపత్రాలను అన్ని సచివాలయాలకు సరఫరా చేసి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ఫైర్ ప్రివెన్షన్ వింగ్ ఆధ్వర్యంలో జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు పీఎం.సత్యవేణి, డి.వి. రమణమూర్తి ఎస్.ఎస్.వర్మ, పి నల్లనయ్య, జోనర్ కమిషనర్ బి రాము, రీజనల్ ఫైర్ ఆఫీసర్ సిహెచ్. కృపావరంలతో కలిసి జాతీయ అగ్నిమాపక దినోత్సవ కార్యక్రమం నిర్వహించి, అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించే పోస్టర్‌ను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అగ్నిప్రమాదాల నివారణలో ప్రజల అప్రమత్తత కీలకమని తెలిపారు. "సేఫ్ స్కూల్, సేఫ్ హాస్పిటల్ & ఫైర్ సేఫ్టీ సొసైటీ" లక్ష్యంతో ప్రతి పౌరుడు ఫైర్ సేఫ్టీ నియమాలను పాటించాలని సూచించారు. ఇంటి వద్ద గ్యాస్ సిలిండర్లు, విద్యుత్ పరికరాలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని, షార్ట్ సర్క్యూట్, గ్యాస్ లీకేజ్ వంటి ప్రమాదాలను ముందుగానే నివారించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలు, ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాలలో ఫైర్ సేఫ్టీ ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. అగ్నిప్రమాదాల సమయంలో భయపడకుండా వెంటనే ఫైర్ సర్వీసులను సంప్రదించాలని, పిల్లలు, వృద్ధులకు అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అగ్నిప్రమాదాల నివారణలో ప్రజల సహకారం అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి నగరాన్ని సురక్షితంగా ఉంచాలని కమిషనర్ పిలుపునిచ్చారు. అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించే పోస్టర్‌ను, కరపత్రాలను అన్ని సచివాలయాలకు సరఫరా చేసి వార్డు కార్యదర్శులు ద్వారా ప్రజలకు అగ్ని ప్రమాదాలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పరచాలని రీజనల్ ఫైర్ ఆఫీసర్ సిహెచ్ కృపావరం కు కమిషనర్ ఆదేశించారు. విశాఖ నగరంలో జీవీఎంసీ జోనల్ వ్యవస్థ మరింత విస్తరించిన నేపథ్యంలో 2009లో జీవీఎంసీ నందు ఏర్పాటు చేసిన ఫైర్ విభాగాన్ని మరింత పటిష్ట పరచుకోవాల్సిన అవసరం ఉందని, ప్రత్యేకంగా ఒక ఫైర్ స్టేషన్ బ్రిగేడు ను ఏర్పాటు చేసుకునేందుకు ప్రతిపాదన సిద్ధం చేయాలని, అగ్నిమాపక సేవలకు అవసరమగు పరికరాలు, సరంజామా, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని రీజనల్ ఫైర్ ఆఫీసర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, ఫైర్ ప్రివెన్షన్ వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan